www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం 12 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 255 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH

## రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



2 లో..

## ఎస్సీ వర్గీకరణలో సీఎం మాట నిలబెట్టుకున్నారు

\- మంద కృష్ణ మాదిగ

- సీఎం రేవంత్ రెడ్డి తో భేటీ అయిన మంద కృష్ణ మాదిగ
- కమీషన్ సిఫార్స్ లను క్యాబినెట్,అసెంబ్లీ లో ఆమోదం: సీఎం



(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11:
రాజకీయ ప్రయాజనాలకు అతీతంగా, మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేయాలనే మంచి ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఉపకులాల ప్రతినిధులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు ఎదురు కావొద్దన్న ఆలోచనతో ప్రక్రియను



2 లో..

## మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం

- సౌర ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపుతో మూడోదేశంగా గుర్తింపు
- ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ



2 లో..

## కుల గణన దేశానికే మార్గదర్శకం

- కరీంనగర్ లో మీడియా సమావేశంలో రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో..




## ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

- ఐటి రంగంలో ఊపందుకున్న ఉద్యోగాలు
- 32వ హైసియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు

2 లో..

## విద్యుత్ పై సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11:
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంగళ వారం నాడు ఎస్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశం నిర్వహించారు, ఈ వేసవిలో విద్యుత్ సరఫరా ప్రణాళికల పై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు,రానున్న వేసవి కాలంలో రోజుల్లో విద్యుత్ డిమాండ్ ఎంతగా పెరిగిన

2 లో..





## అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది

- భారీ మెజారిటీతో ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి.
- ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

నిర్మల్ జిల్లా వెలుతురు ఫిబ్రవరి 11:
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలల పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో అన్నారు. ఈ సమావేశానికి పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ చిన్నమైల్ అంజి రెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గారు, ముదొల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ గారు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

2 లో..



## మహా శివరాత్రికి పటిష్ట ఏర్పాట్లు చేయండి

- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగొద్దు
- పోలీసు, మున్సిపల్, విద్యుత్ ఇతర శాఖలతో సమన్వయంగా పని చేయండి
- ఉపవాసం ఉండే భక్తులకు ఉచితంగా పండ్లు, అల్పాహార పంపిణీ చేయాలి
- రివ్యూ మీటింగులో అధికారులకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశం

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 11:
మహా శివరాత్రి పండగ పర్వదినం నేపథ్యంలో అన్ని శైవ క్షేత్రాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా



2 లో..

## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

- పురాతన కట్టడాలకు ప్రమాదమంటూ వ్యాజ్యం
- 17కు విచారణ వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్,ఫిబ్రవరి11( వెలుతురు):
మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పాతబస్తీలో మెట్రో విస్తరణ వల్ల పురాతన కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది.

2 లో..

## పార్లమెంటులో మరో ఆరు భాషలకు అనువాదం

- లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11( వెలుతురు):
బోడో, డోగ్రీ, మైథిలి, మణిపురి, ఉర్దూ, సంస్కృతంతో సహా ఆరు కొత్త భాషలకు అనువాద సేవలను పొడిగిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం ప్రకటించారు. ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషుతోపాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ,

2 లో..



## జెఇఇ మెయిన్ ఫలితాలు విడుదల




2 లో..

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11( వెలుతురు):
దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ మెయిన్ ఫలితాలు వచ్చేశాయి. సోమవారం మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ అధికారులు.. తాజాగా విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరుతో ఫలితాలను

## సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే లక్ష్యం

- సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం
- అందరూ కష్టించి ముందుకు సాగడం మన కర్తవ్యం
- అధికారులతో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ




అమరావతి,ఫిబ్రవరి11( వెలుతురు):
సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. తను, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎన్‌డిఎ లక్ష్యం ఇదేనని అన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. 'గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం. నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది. ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి. వచ్చిన

8 లో..

**గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

**1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ**

## తమిళనాడు కేరళలల్లో పవన్ పర్యటన

- ఆలయ సందర్శనతో సనాతన ధర్మ పోరాటం
- పవన్ నిర్ణయంతో రాజకీయంగా సర్వత్రా ఆసక్తి

అమరావతి,ఫిబ్రవరి11( వెలుతురు):
ఎపిలో రాజకీయపరిణామాలు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. ప్రజారాజ్యం జనసేనగా రూపాంతరం చెందిందని నటుడు చిరంజీవి చెప్పడం ద్వారా ప్రత్యక్షంగా ఇక తనమద్దతు జనసేనకే అని చెప్పకనే చెప్పారు. అంటే తన అనుయాయులు అంతా పవన్ వెంట నడవాలని ఓ రకంగా ఆదేశించినట్లే. అయితే ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే..



జనసేనను బిజెపిలో విలీనం చేస్తారా అని వైకాపా నేత అంబటి రాంబాబు సెటైర్లు విసిరారు. ఈ క్రమంలో కూటమి భాగస్వామిగా ఉన్న బిజెపి ఇప్పుడు దక్షిణాదిపై మరోమారు దృష్టి సారించంది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన నేత పవన్ కళ్యాణ్ బిజెపికి ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. సనాతన ధర్మంపై ఇటీవల తిరుమల లడ్డూ సందర్భంగా గట్టిగా స్పందించిన పవన్, చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్‌పైనా దాడిని తీవ్రంగా తప్పుపట్టారు. సనాతన ధర్మపరిరక్షకు సంబంధించి పవన్ మరోమారు ముందుకు కదల బోతున్నారు.

8 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

హైదరాబాద్,ఫిబ్రవరి11( వెలుతురు):



రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లబ్ధిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఖీఆక్ష, ఆఃూఖ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. ఃూష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## కుల గణన దేశానికే మార్గదర్శకం

కరీంనగర్, వెలుతురు, ఫిబ్రవరి 11:

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన దేశానికే మార్గదర్శకమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు, భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ ఎప్పుడో స్పష్టం చేశారు ఎవరి లెక్క ఏంటో తేలాలన్నారు,బిఆర్ఎస్ బిజెపి దొందు దొందే రాంగ్ డైరెక్షన్ లో పోయేలా లాగ ఈ రెండు పార్టీలు ప్రవర్తిస్తున్నాయని మంత్రి విమర్శించారు,బిఆర్ఎస్ ,బిజెపిలకు కుల గణనపై మాట్లాడే నైతిక అర్హత లేదని మంత్రి ప్రభాకర్ అన్నారు, బిజెపి కులగణనను వ్యతిరేకిస్తు అపిడవిట్ ధాఖలు చేసింది. మొన్నటి సర్వేలో పాల్గొనని వారు కేసిఆర్ కేటీఆర్ ,హరీష్ రావు కు ఫామ్ లు పంపుతున్నామని మంత్రి తెలిపారు,మేము ప్రణాళిక సంఘం ఆద్వర్యంలో కులగణన సర్వే చేశాం మీవివరాలుఇప్పుడైనా ఇవ్వండి.అప్పుడే మీకు మాట్లాడే అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు, సర్వేలో పాల్గొనని వారికి మాట్లాడే అర్హత హక్కు లేదని చెప్పారు, బిజెపి కి చేతనైతే దేశవ్యాప్త సర్వే చేయడానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి అనుమతి తీసుకోండిఅన్నారు, నిర్ణయం నుంచి నివేదిక దాకా నివేదిక నుంచి నిధుల దాకా ఎలా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, కాంగ్రెస్ పార్టీ బిసిలకు న్యాయం చేసేలా కృషి చేస్తుంది,మేదావులు, అన్ని కులాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామన్నారు ప్రజల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం.బిసి లలో ముస్లీం మైనారిటీ అనేది ఇప్పుడు కొత్తతి కాదు.అర్బన్ నక్సల్స్ పేరుతో ఒక సెక్షన్ క్రిందకు నెట్టవద్దు. ఎర్ర చొక్కా వెసుకున్న వాళ్ళంతా నక్సల్స్ అనడం సరైన పద్దతి కాదు. ప్రగతిశీల భావాలు కలిగిన తాను నిన్న నామినేషన్ సందర్భంగా ఎర్ర చొక్కా వేసుకున్నా అని మంత్రి ప్రభాకర్ తెలిపారు,అంతమాత్రాన నేను నక్సలైట్ ను అవుతానా?- అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు,

**సంతాప ప్రకటన**

### మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ

మధ్యప్రదేశ్ జబల్ పూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నాచారం కి సంబంధించిన వ్యక్తులు మృతి చెందడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.హైదరాబాద్ లోని నాచారం ప్రాంతానికి చెందిన ఏడుగురు కుంభమేళా కు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగిందని తెలిసి ప్రమాదానికి గల కారణాల పై ఆరా తీశారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతులకు తన సంతాపం ప్రకటించారు. బాధితులను అక్కడి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని, సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేసారు .గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు.

## మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11( వెలుతురు):

శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. 21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. పారిస్ జి20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న తొలి దేశం భారతేనని, రానున్న రెండు దశాబ్దాలు భారత దేశానికి అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, పిఎం మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ సమావేశం కానున్నారు.

## జెఇఇ మెయిన్ ఫలితాలు విడుదల

విడుదల చేశారు. ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు దేశ వ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకొనేందుకు అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,11,544 మంది రిజిస్టర్ చేసుకోగా.. 12,58,136మంది హాజరయ్యారు. ఈ ఫలితాల్లో 14మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. వీరిలో ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ, తెలంగాణ నుంచి బాని బ్రత ఉండటం విశేషం. జేఈఈ (మెయిన్) పేపర్ -2 (బీఆర్క్/బి ప్లానింగ్) ఫలితాలను తర్వాత ప్రకటించనున్నట్లు ఎన్టీఏ వెల్లడించింది. ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు జరుగుతాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఈ రెండింటిలో ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులు కేటాయిస్తారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

# ఎస్సీ వర్గీకరణలో సీఎం మాట నిలబెట్టుకున్నారు



చట్టబద్దంగా ముందుకు తీసుకువెళ్లామని, అందులో భాగంగానే తొలుత అసెంబ్లీలో చర్చించి, కేబినెట్ సబ్ కమిటీని నియమించడంతో పాటు న్యాయ కమిషన్ ఏర్పాటు చేశామని వివరించారు. సాధ్యమైనంత తొందరగా సదరు నివేదికలను తెప్పించి, కమిషన్ సిఫార్సులను కేబినెట్ లో, ఆ తర్వాత అసెంబ్లీలో ఆమోదించామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిమాటనిలబెట్టుకున్నారని మంద కృష్ణ ఈ సందర్భంగా అభినందించారు. వర్గీకరణ ప్రక్రియను ఒక నిబద్ధతతో చేపట్టిన ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఒక సోదరుడిగా అండగా ఉంటానని మందకృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. కాగా, ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సమస్యలు, అభ్యంతరాలను కేబినెట్ సబ్ కమిటీతో పాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు.ఈ భేటీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు ,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, మాదిగ ఉపకులాల ప్రతినిధులు పాల్గొన్నారు. షెడ్యూల్డు కులాల (SC) వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ సిఫారసులను శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ కలిశారు.కమిషన్ చేసిన సిఫారసుల్లో క్రీమీలేయర్ ప్రతిపాదనను తిరస్కరించి, మిగతా వర్గీకరణ ప్రతిపాదనలను శాసనసభ ఇటీవల ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ భేటీ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు ,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, మాదిగ ఉపకులాల ప్రతినిధులు ఉన్నారు.

# ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాద్,ఫిబ్రవరి11( వెలుతురు):

రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చుదిద్దుతామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లో ఊపందుకుంటున్నాయన్నారు. హెచ్ఐసీసీలో 32వ హైసియా హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అందిస్తున్నామని చెప్పారు. ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడించారు. ఏఐ, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలెటిక్స్, సైబర్ సెక్యూరిటీ ప్రపంచాన్ని ఏలబోతున్నా యని, వీటిని ఇప్పటికే అందిపుచ్చుకుంటున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాంకేతికత వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ పారిశ్రామిక, ఐటీ హబ్‌గా ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ సాంకేతికత చేరాలని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సైన్యం, అంతరిక్షంలో సాంకేతికత వినియోగం పెరగడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక, ఐటీ, ఏఐ రంగాల్లో రాణిస్తున్నామన్న శ్రీధర్ బాబు, దేశ ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వాటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వాటా మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.

# మహా శివరాత్రికి పటిష్ట ఏర్పాట్లు చేయండి

(మొదటి పేజీ తరువాయి..)

చూడాలని అధికారులను దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు మహా శివరాత్రి పర్వదినం జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ మంత్రి కొండా సురేఖ మంగళవారం సచివాలయంలో ఆ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శివాలయాల్లో మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఈవోలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, కీసర రామలింగేశ్వర స్వామి, ఏడుపాయల వన దుర్గ భవానీ అమ్మవారు, రామప్ప, మేళ్ళచెరువు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం, చాయా సోమేశ్వర ఆలయం పానగళ్ళు, సోమేశ్వర దేవస్థానం పాలకుర్తి, వెయ్యి స్థంభాల గుడి, మెట్టుగుట్ట దేవాలయం, కాశిబుగ్గ ఆలయం, భద్రకాళి, తదితర దేవస్థానాల్లో అవసరమైన ఏర్పాట్లపై మంత్రి సురేఖ అధికారులను సేకరించారు.

గతేడాది శివరాత్రి ఉత్సవాల నిర్వహణా అనుభవాల ఆధారంగా ఈ సంవత్సరం భక్తులకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హోమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్‌మెంట్, తాగునీరు వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులు మంత్రికి సమగ్రంగా వివరాలు తెలిపారు. మంత్రి కూడా కొన్ని ప్రత్యేక సూచనలు అందజేశారు.

ఎండా కాలం సమీపిస్తున్న నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపావసం ఉండే భక్తులకు పండ్లు, అల్పాహారం ఉచితంగా పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి ఆలయం దగ్గర ఎంట్రీ పాయింటులు, ఎగ్జిట్ పాయింటులను పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ దేవాలయాల దగ్గర ఎక్కడా లిక్కర్ అమ్మకాలు చేయరాదని ఆదేశించారు. అందుకోసం ప్రత్యేకంగా గస్తీ ఏర్పాటు చేసి, లిక్కర్ దొడ్డి దారిని అమ్మినవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖ సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా దేవాలయాలున్న పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో స్థానిక, ఆంగ్ల భాషల్లో సూచీ బోర్డులు ఏర్పాటు చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు, పారిశుధ్య చర్యలు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని... భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే చోట అంబులెన్స్ లు కూడా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. అన్ని దేవాలయాలను సమన్వయం చేసేందుకు హైదరాబాద్ ఎండో మెంట్ కమిషనరేట్ ఆఫీసులో ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని సూచించారు. గోదావరి నదీ, ఇతర నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో నదీ హారతి వంటి కార్యక్రమం చేపట్టేందుకు అవసరమైన కసరత్తు చేయాలని కోరారు. ఆగమ శాస్త్రాల ప్రకారం ఈ కసరత్తు చేయాలని చెప్పారు. మహా శివరాత్రి నిర్వహణకు ఖర్చుకు వెనకాడ కూడదని, ఏదైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిపేందుకు జిల్లా కలెక్టర్లు, స్థానిక అధికారులతో సమన్వయం అవసరమని మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు.

ఎండోమెంట్ అధికారులు బాగా పని చేస్తున్నరు

ఎండోమెంట్ శాఖ ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది బాగా పని చేస్తున్నారని మంత్రి సురేఖ ప్రశంసించారు. ఇటీవల తాను చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి జరిగిన నేపథ్యంలో ఆయనను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పరామర్శించేందుకు వెళితే ఆయన తండ్రి, పెద్దాయన సౌందర్ రాజన్ స్వయంగా తనకు ఈ విషయం చెప్పారని మీటింగులో గుర్తు చేశారు. తన నాయకత్వంలో రాష్ట్రంలో ఎండోమెంట్ శాఖ సమర్థవంతంగా పని చేస్తున్నట్టు కితాబు ఇచ్చినట్టు మంత్రి సమీక్షా సమావేశంలో అధికారులకు వివరించారు. ఆ పెద్దాయన ఇచ్చిన కితాబు తనకెంతో సంతోషం ఇచ్చిందని అన్నారు. శాఖ ఉన్నతాధికారులుగా మీరంతా పని చేస్తేనే ఈ పేరు వచ్చిందని సురేఖ స్పష్టం చేశారు. భవిష్యత్ లో కూడా ఇదే విధంగా పని చేయాలని సూచించారు. మన పని మనం చేసుకుంటూ పోతే... గుర్తింపు అదే వస్తుందని చెప్పారు. గుర్తింపు కోసం ప్రత్యేకంగా పని చేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం శివరాత్రి సందర్భంగా ప్రతి ఈవో, ఉన్నతాధికారులు కష్టపడి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. బాగా పని చేసిన అధికారులను గుర్తించి తగు ప్రోత్సాహకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఆర్జేసీ రామకృష్ణ, హైదరాబాద్ డీసీ కృష్ణ ప్రసాద్, వరంగల్ డిసి సంధ్యారాణి, జిల్లా అసిస్టెంట్ కమిషర్లు, అన్ని ప్రముఖ శివాలయాల ఈవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ఉల్లంగించిన గవర్నర్ భల్లా

- **మణిపూర్ ఘటనలపై మండిపడ్డ జైరామ్ రమేశ్**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11( వెలుతురు):

మణిపూర్ గవర్నర్ అజరుకుమార్ భల్లా రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ ఎంపి జైరాం రమేష్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. నిర్దేశిత సమయంలో అసెంబ్లీ నిర్వహించడంలో గవర్నర్ నిర్లక్ష్యం చేశారని అన్నారు. వరుసగా రెండు శాసనసభ సమావేశాల మధ్య ఆరు నెలల కంటే ఎక్కువ గ్యాప్ ఉండకూడదని ఆదేశించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 174 (1)ని మణిపూర్ గవర్నర్ ఉల్లంఘించారని జైరాం రమేష్ ఆరోపించారు. ఫిబ్రవరి 10న ప్రారంభం కావాల్సిన 12వ మణిపూర్ శాసనసభ 7వ సెషన్‌ను రద్దు చేస్తున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి కె. మేఘజిత్ సింగ్ ఆదివారం విడుదల చేసిన నోటీసు పేర్కొంది. ఈ నోటీసు గవర్నర్ వైఫల్యం కనిపిస్తుందని జైరాం రమేష్ ఎక్స్‌పోస్టులో మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రెండు అసెంబ్లీ సమావేశాల మధ్య గడువు ఆరు నెలల కంటే ఎక్కువ ఉండకూడదని రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) పేర్కొంది. అయితే 12వ శాసనసభ 7వ సెషన్ జరగదని గవర్నర్ ప్రకటించారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. సోమవారం ఉదయం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాల్సి ఉంది. కానీ కొన్ని గంటల ముందు ఆదివారం రాత్రి సిఎం బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. కొత్త సిఎం ఎవరో బిజెపికి తెలియదు. అందుకే ఈ సమావేశాన్ని రద్దు చేస్తూ గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు' అని రమేష్ అన్నారు.

## విద్యుత్ పై సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

రెప్పపాటు అంతరాయం లేకుండా అవసరమైనవిద్యుత్అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్కతెలిపారు,రాష్టంలో విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ నుసంప్రదించవచ్చునని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ విద్యుత్ సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖ ముఖ్య అధికారులు పాల్గొన్నారు,

## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

తెలంగాణ సీఎస్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోను పిటిషనర్ ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పలు చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్-2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సి ఉందని.. పాతబస్తీలో మెట్రోమార్గం సమీపాన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురాణాహవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది. మెట్రోరైలు నిర్మాణం వల్ల ఆ కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంది. మెట్రో డిజైన్‌ను హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదించిన తర్వాత ముందుకు వెళ్లాలని కోరింది. అప్పటి వరకు మెట్రో నిర్మాణ పనులు నిలిపివేయాలని హైకోర్టుకు ఏపీడబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు 17వ తేదీకి వాయిదా వేసింది.

### అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది

మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలల పాలనలో నిరుద్యోగులకు ఏం చేసారని ఈ ఎన్నికల్లో ఓట్లు ఓట్లు అడుగుతారు. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు వాటిని అటకెక్కించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలనీ, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చాక దాట వేసే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్యోగులను సైతం ఈ ప్రభుత్వం మోసం చేస్తోందని అన్నారు. పే స్కల్, పీఆర్సీ వంటి అంశాల్లో ప్రభుత్వ ఉద్యోగులను సైతం మోసం చేస్తున్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులను కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. పదవి విరమణ పొందిన వెంటనే ఇవ్వాల్సిన డబ్బులు కూడా ప్రభుత్వం నెలలు గడుస్తున్నా ఇవ్వడం లేదు, పెన్షనర్లను సైతం ఈ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నపుడు రేవంత్ రెడ్డి గారు గత ప్రభుత్వం పై ఎన్నో ఆరోపణలు చేశారు. కానీ ప్రభుత్వం లోకి వచ్చాక వాటిపై చర్యలు మాత్రం శూన్యం, దీని బట్టి %దీ=ూ% కాంగ్రెస్ ఒకటేనని అర్థమౌతుంది. కాంగ్రెస్ ప్రభుత్వ కుంభకోణాలు ఎప్పటికప్పుడు వెలికితీసి ప్రజల ముందుకు తెస్తూ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లతో బుద్ధి చెప్పాలని అన్నారు. పట్ట బద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి, భాజపా ప్రజా గొంతుకకు బలం చేకూర్చాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు సత్యనారాయణ గౌడ్, అయ్యన్న గారి భూమయ్య, మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్ రెడ్డి, అయ్యన్న గారి రాజేందర్, తో పాటు పట్టణ, మండలాల అధ్యక్షులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పట్ట భద్రులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో మరో ఆరు భాషలకు అనువాదం

మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు వంటి ఈ పది భాషల్లో అనువాద సేవలు పార్లమెంటులో అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటుగా తాజాగా మరో కొత్త ఆరు భాషలు బోడో, డోగ్రీ, మైథిలీ, మణిపురి, ఉర్దూ, సంస్కృతంలను అనువాద సేవల్లోకి చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. మానవ వనరులు అందుబాటులోకి వచ్చినందున అదనంగా 16 భాషలను ఏకకాలంలో అనువాదాలను అందించడానికి తాము ప్రయత్నిస్తున్నామని స్పీకర్ ఈ సందర్భంగా చెప్పారు. ఃూగా, 'భారత పార్లమెంట్ వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యం ఆధారంగా ఉంటుంది. అందువల్ల చాలా భాషలలో అనువాదాలను అందించే అవకాశం ఉంది. భారతదేశంలో 22 భాషల్లో ఈ ప్రయత్నం చేస్తున్నామని నేను ప్రపంచస్థాయి వేదికలపై మాట్లాడినప్పుడు అందరూ నన్ను ప్రశంసించారు. అధికారికంగా గుర్తింపు పొందిన 22 భాషల ఉనికిని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకున్నామని' స్పీకర్ చెప్పారు. అయితే స్పీకర్ ప్రకటనపై డిఎంకె ఎంపి దయానిధి మారన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. '2011 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా కేవలం 73 వేల మందే సంస్కృతం మాట్లాడుతున్నారు. మీ ఆర్ఎస్ఎస్ సిద్దాంతాల వల్ల పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఎందుకు వృథా చేస్తారు?' అని మారన్ వాదించారు. మారన్ వ్యాఖ్యలపై లోక్‌సభ స్పీకర్ స్పందించారు. మీరు ఏ దేశంలో నివశిస్తున్నారు అని దయానిధి మారన్‌ను తిరిగి స్పీకర్ ప్రశ్నించారు. ఇది భారతదేశం. ఈ దేశం మూల భాష సంస్కృతం. అందుకే మేము సంస్కృతం మాత్రమే కాకుండా 22 భాషలను ప్రస్తావించాము. ఇన్ని భాషలతో కాకుండా.. మీకు కేవలం సంస్కృతంతోనే ఎందుకు సమస్య వచ్చింది? అని స్పీకర్ మారన్‌ని ప్రశ్నించారు.

## సచివాలయంలో మంత్రి సీతక్క కీలక సమావేశం

- సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్ అండ్ పోలిసీస్ సభ్యులతో మంత్రి భేటీ



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11:**
మంగళవారం నాడు సెక్రటేరియట్‌లో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్ & పోలిసీస్ (CRISP) థింక్ ట్యాంక్ సభ్యులతో సత్ఫలప్రదమైన చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొన్నారు, ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్య వ్యవస్థలు, మహిళా సాధికారతలపై కలిసి పనిచేయడానికి క్రిస్ప్ సంసిద్ధత వ్యక్తం చేసిందని మంత్రి సీతక్క తెలిపారు,తెలంగాణలో పేదరిక నిర్మూలన, గ్రామ పంచాయతీల స్వయం సమృద్ధిని పెంచే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసేందుకు మేము కట్టుబడి ఉన్నామని మంత్రి తెలిపారు,ఈ సంధర్భంగా క్రిస్ప్ బిఇండియా తో ఎం ఓ యు కుదుర్చుకోవడం శాఖ పరంగా శుభపరిణామం మంత్రి సీతక్క తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లడమే పనిగా పెట్టుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

- కూకట్పల్లి కాంగ్రెస్ నాయకులు...



**కూకట్ పల్లి ఫిబ్రవరి 11 వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లడమే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లక్ష్యంగా పెట్టుకున్నాడని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు 90 శాతం పనులు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చిన ఎమ్మెల్యే ఇప్పుడు 60 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మతి భ్రమిస్తుందని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఆగ్రహించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో లేనప్పుడు మరో మాట మాట్లాడడం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటుగా మారిందని అన్నారు. ముఖ్యంగా మాధవరం కృష్ణారావు గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి ఎన్నికల చివరి దశలో తన నియోజకవర్గంలో దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని అనేక సందర్భాల్లో, విలేకరుల సమావేశంలో, బహిరంగ సభల్లో మాట్లాడి నేడు 60 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని తగ్గించి చెప్పడంలో ఎమ్మెల్యే ఆంతర్యం ఏమిటో నియోజకవర్గ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, కూకట్పల్లి మున్సిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ ఎం.లక్ష్మయ్య, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, గజానంద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టెక్కీని హత్య చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**విజయనగరం,ఫిబ్రవరి11( వెలుతురు ):**
ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను నరికిచంపిన సంఘటన విజయనగరం జిల్లా తెర్లాం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెమలాం గ్రామానికి చెందిన కొనాం ప్రసాద్(30) అనే యువకుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తూ నెమలాం గ్రామంలోనే ఉంటున్నాడు. ప్రసాద్‌ను గురు తెలియని వ్యక్తులు చంపి గ్రామ శివారులో పడేశారు. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రసాద్ తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 'స్వస్థ నగరం' పై స్టేక్‌హోల్డర్ కన్సల్టేషన్ సమావేశం

**మేడ్చల్ వెలుతురు ఫిబ్రవరి 11:**
నగర ప్రాంతాల్లో ట్యూబర్‌క్యులోసిస్ (టీబీ) స్క్రీనింగ్ వ్యూహాల ప్రభావాన్ని అంచనా వేసి, సమగ్ర టీబీ స్క్రీనింగ్ కోసం అత్యంత ప్రభావవంతమైన విధానాన్ని గుర్తించేందుకు రూపొందించిన 'స్వస్థ నగరం' కార్యక్రమంపై స్టేక్‌హోల్డర్ కన్సల్టేషన్ సమావేశం మంగళవారం రోజున అంతయపల్లి లోని ఐడిఓసి లో ఉన్న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం మొదటి అంతస్తులోని సిద్ధార్థ వేదికలో నిర్వహించబడింది. సమావేశంలో 'స్వస్థ నగరం' కార్యక్రమానికి సంబంధించిన పరిశోధన మరియు అమలు ప్రోటోకాల్‌లపై సమగ్ర అవగాహన కల్పించబడింది.





అదనంగా, సమర్థవంతమైన కమ్యూనికేషన్ వ్యూహాన్ని రూపొందించేందుకు నిర్వహించిన కమ్యూనిటీ ఇమర్షన్ అధ్యయన ఫలితాలు ప్రదర్శించబడి, చర్చించబడ్డాయి. ఈ సమావేశానికి డా. ఏ. రాజేశం, సంయుక్త సంచాలకులు (టీబీ) మరియు రాష్ట్ర టీబీ అధికారి, ఇంచార్జ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డా శోభ రాణి మరియు డా. శ్రీదేవి, ప్రోగ్రామ్ అధికారి, జాతీయ ట్యూబర్‌క్యులోసిస్ నిర్మూలన కార్యక్రమం (NTEP) అధ్యక్షత వహించారు. యి కార్యక్రమంలో, డా. పునీత్ దివాన్, స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, గేట్స్ ఫౌండేషన్ TSVN త్రిలేశ్వర్ రావు, మునిసిపల్ కమిషనర్, పీర్జడిగూడ శైలజ మునిసిపల్ కమిషనర్, బోడుప్పల్ సెంట్రల్ టీబీ డివిజన్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డా. జ్యోతి జాజు, డా. పృథు, శ్రీమతి అనిషా, మరియు డా. రాకేష్, ది యూనియన్ డా. సమీర్ కుమ్టా, స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, గేట్స్ ఫౌండేషన్ డా. రాజేశ్వరి, స్టేట్ టీబీ డెమోన్స్ట్రేషన్ సెంటర్ (STDC), తెలంగాణ డాక్టర్ మహేష్ స్నేహ శుక్లా, డబ్ల్యూహో కన్సల్టెంట్స్ వివిధ ఆరోగ్య కేంద్రాల నుండి వైద్య అధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి ) నారపల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (UPHCs): పీర్జడిగూడ, బోడుప్పల్, మరియు మెడిపల్లి బస్తీ దవాఖానాలు (బీడీకేఏస్ ): పోచారం, కమలానగర్, పర్వతాపూర్, అంబేద్కర్ నగర్, ఆర్జీకే, మరియు యామ్నంపేట్.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన గొప్ప వ్యక్తి హరి శంకర్ రెడ్డి

- పీర్జాదిగూడ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రజా నాయకుడు, నిరంతర సేవకుడు దొంతిరి హరిశంకర్ రెడ్డికి ఘన సన్మానం....
- ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర తొలి మేయర్ జక్క వెంకట్ రెడ్డి గారికి ఘన సన్మానం...
- ఐదు సంవత్సరాలు పూర్తి ఐనా సందర్బంగా సన్మానించిన వెస్ట్ క్రాంతి కాలనీ కల్చరల్ అశోషియేషన్ సభ్యులు....

**మేడిపల్లి, వెలుతురు:-**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ గా దొంతిరి హరిశంకర్ రెడ్డి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా వెస్ట్ క్రాంతి కాలనీ కల్చరల్ అశోషియేషన్ అధ్యక్షులు భక్తిశ్వర్ ,కార్యదర్శి కళ్యాణ్ కుమార్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఆత్మీయ గౌరవ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి దొంతిరి హరిశంకర్ రెడ్డిని, జక్క వెంకట్ రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలందరికి అందుబాటు లో వుంటూ, డివిజన్ అభివృద్ధి కి కృషి చేసి, ఆత్మీయ సేవకుడు 25వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ 25వ డివిజన్ లోని కాలనీ ల ప్రజలకు సేవ చేసే అదృష్టం, నిరంతరం కాలనీ ప్రజలు అందుబాటులో ఉంటానని, భవిష్యత్తులో మీ వెంటే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమం డివిజన్లోని సాయి హిల్స్,శ్రీ సాయి నగర్, విహారిక, క్రాంతి కాలనీ ల అధ్యక్షాకార్యదర్శు లు, కాలనీ ల వాసులు, పెద్దలు,మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






నిర్యాణము



స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర మాఘ శు॥ పంచమి
తేది: 3-2-2025 సోమవారం రోజున మా నాన్న గారైన
శ్రీ కలువల భూపాల్‌రెడ్డి గారు
స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతించుచున్నాము.
తేది: 12-2-2025 బుధవారం రోజున "దశదినకర్మ"
తేది: 13-2-2025 గురువారం రోజున "మాసికం, ఆశీర్వచనం" జరుపబడును. కావున తామందరు విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చుగలరని కోరుచున్నాము..

ఇట్లు
భార్య: కలువల లక్ష్మినర్సమ్మ
కుమారుడు-కోడలు:
కె.వి.ఎల్.ఎన్.రెడ్డి(రాజు)-రజిని
బిజెపి రాష్ట్ర నాయకులు
కూతుర్లు-అల్లుండ్లు:
కసిరెడ్డి ఉమారాణి-మహబూబ్‌రెడ్డి
కసిరెడ్డి ఉషారాణి-ఇంద్రసేనారెడ్డి
చెట్టిపెల్లి క్రిష్ణవేణి-ప్రభాకర్‌రెడ్డి
మరియు మనుమలు, మనుమరాండ్లు

కార్యస్థలం:
కళ్యాణలక్ష్మి ఫంక్షన్ హాల్,
వడ్లకొండ రోడ్,
జనగామ.
Cell: 9908495666

సహపంక్తి భోజనం:
తేది: 13-2-2025 మ॥ 1-00 గం॥లకు

# సంపాదకీయం..

## అవినీతి రాజకీయాలను ప్రజలే పాతరేయాలి !

వివిధ కేసుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను తక్షణం రాజకీయాలకు దూరంగా చేయాల్సిన అవసరాన్ని తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రజాస్వామ్యవాదులను, లేదా భారత ప్రజలను హెచ్చరించింది. చట్టాలు చేసే ప్రజాప్రతినిధులు నేరస్తులు అయివుంటే ఆ చట్టాలు ఎలా ఉంటాయో ఊహించుకోవాలి. చట్టాలను తుంగలో తొక్కుతున్న వైనం చూస్తున్నాం. కోర్టు తీర్పులను కాలరాస్తున్న నేతలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రజలకు కనువిప్పు కావాలి. అవినీతి, క్రిమినల్ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యం కావాలి. మాకొద్దీ దగుల్బాజీ రాజకీయమని నినదించాల్సి ఉంది. మరో అన్నా హజారే లాగా ఉద్యమించాల్సి ఉంది. ప్రజలు తమ దేశం కోసం లేదా అవినీతి లేని రాజకీయం కోసం కొంతం సమయం వెచ్చించాల్సి ఉంది. చిన్న లంచం తీసుకుంటేనే అరెస్ట్ చేసి బొక్కలో వేస్తున్న మనం..ఇప్పుడు క్రిమినల్ కేసులు, డబ్బులు స్వాహా చేసిన వారిని, ప్రజాధనం లూటీ చేసిన వారిని రాజకీయాల్లో కొనసాగించడం అవసరమా అన్నది చర్చించాలి. ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిజానికి చట్టాలు చేసే పార్లమెంట్, అసెంబ్లీలో క్రిమనల్స్ లేదా కేసులు ఉన్నవారు మంచి చట్టాలు చేస్తారని అనుకోవడానికి లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఐదేళ్లు సిఎంగా పాలన చేశారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేశారు. తొమ్మిదిన్నరేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ అనేక ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారు. ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే అన్నాహజారే జనలోక్‌పాల్ బిల్లు తేవాలని డిమాండ్ చేశారు. కానీ కోర్టు కేసుల్లో ఉన్న నేతలు మళ్లీ మళ్లీ ఎన్నికవుతూ...ఈ సదాశయాన్ని తుగంలో తొక్కారు. తమ విలాసాలకు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. అందుకు కేజ్రీవాల్ నివాసం, విశాఖలో జగన్ కట్టించిన విలాసవంతమైన భవనాలే నిదర్శనం. ప్రజలు తిండికి, గుడ్డకు కష్టపడుతుంటే ..ప్రజాధనంతో జల్సాలు చేసే నేతలు దేశానికి అవసరమా అన్నది ప్రజలే ఆలోచించాలి. ఇకపోతే కేసులు ఎదుర్కొంటున్న నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని కూడా సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని ర ష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. నిజానికి సుప్రీం వెలిబుచ్చిన అభిప్రాయాన్నే ఆనాడు అన్నాహజారే వెలిబుచ్చారు. రాజకీయ అవినీతిని తరిమేందుకు ప్రత్యేక కోర్టులు లేదా జనలోక్÷-పాల్ రావాలని డిమాండ్ చేశారు. నేను అవినీతికి వ్యతిరేకమని అంటున్న మోడీ కూడా దీనిగురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇకపోతే రాజకీయ నేతలు తెలివిలో ఆరితేరారు. లాలూప్రసాద్పై కేసు రాగానే ఆయన భార్యను రంగంలోకి దింపారు. తరవాత కుమారుడు రంగంలోకి దిగాడు. శిక్షపడిన వారిని పార్టీ పదవుల్లో ఉండరాదని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తో పార్టీని నడిపిస్తున్నారు. అందువల్ల అన్ని రకాల పరిస్థితులను ఊహించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేం తీసుకునే నిర్ణయం లోపభూయిష్ఠంగా ఉండరాదు. అలా ఉంటే తీర్పు ఎలాంటి ప్రభావం చూపకపోగా, వ్యవస్థపై ప్రజలు మరింతగా విశ్వాసం కోల్పోతారని కూడా సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. అందుకే రాజకీయాలు నేరమయం కావడం తీవ్ర అంశమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్రిమినల్ కేసుల్లో దోషిగా తేలినవారు పార్లమెంటుకు ఎలా వస్తారని విస్మయం వ్యక్తం చేసింది. 42 శాతం మంది సిటింగ్ సభ్యులపై పెండింగ్ కేసులుండడం సిగ్గుచేటని తెలిపింది. శిక్షపడ్డ ప్రజాప్రతినిధులపై కేవలంఆరేళ్ల పాటే అనర్హత వేటు వేసి వదిలేస్తే ఎలా అని కూడా సంశయించింది. వారిపై శాశ్వత వేటు వేయాలి.. చట్టాలు చేసేవారు పవిత్రంగా ఉండాలని వ్యాఖ్యానించింది. దోషిగా తేలిన వ్యక్తి రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం సరైనదేనా అని కూడా ప్రశ్నించిందిూ. సుప్రీం అభిప్రాయం ప్రకారం నేరాలకు పాల్పడి శిక్ష పడ్డ రాజకీయ నేతలు చట్టసభల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా నిషేధం విధించడం అవసరం. అప్పుడే మన ప్రజాస్వామ్యంలో కళంకితును దూరం చేయగలం. ఈ విషయంలో మూడు వారాల్లోగా అభిప్రాయాన్ని తెలపాలంటూ సుప్రీంకోర్టు కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించిన నేపథ్యంలో వారి అభిప్రాయం ఎలా ఉన్నా ప్రజలు ముఖ్యంగా ఓటేస్తున్న ఓటర్లు చర్చించాలి. క్రిమినల్ కేసుల్లో ఉన్నవారిని నెత్తికి ఎత్తుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విచారణ చేయాలి. రాజకీయాలు నేరమయం కావడం తీవ్రమైన అంశంగానే చూడాలి. చట్టసభల ప్రతినిధులపై కేసుల విచారణ వేగవంతం చేయాల్సిందే. నేరచరిత్ర ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలను శాశ్వతంగా చట్టసభల్లో ప్రవేశించకుండా వేటువేయాలనే సుప్రీం అభిప్రాయానికి అనుగుణంగా ఓటర్లు స్పందించాలి. జనం స్పందించాలి. నేరమయ రాజకీయాలకు పాతరేయాలి. ప్రతిపాదనపై కేంద్రం, ఎన్నికల కమిషన్ స్పందించాలని కోరినా అల ఆజరుగుందని అనుకోవడానికి లేదు. వారు సానుకూలంగా స్పందిస్తారని ఆశించడం కూడా అత్యాశే అవుతుంది. అదేదో ప్రజలే చేయాలి. నేరమయ రాజకీయ నేతలను దూరంగా పెట్టే చైతన్యంతో సాగాలి.

# బడ్జెట్ కసరత్తులో ఆర్థికమంత్రి కేశవ్ బిజీ

- **కొత్త అయినా రాజకీయ అనుభవంతో కసరత్తు**
- **గత ప్రభుత్వ తప్పులపై కన్నేసి అడుగులు**

**అమరావతి,ఫిబ్రవరి11( వెలుతురు):**




కొత్తగా ఎపిలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సిద్దం అవుతోంది. ఆర్థికమంత్రిగా పయ్యావుల కేశవ్‌కు ఇది తొలి సవాల్ కానుంది. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం లేకున్నా..రాజకీయంగా సుదీర్ఘకాలం ఉన్న అనుభవం ఉంది. అప్పులకుప్పగా ఉన్న ఎపిని గట్టెక్కించడంతో పాటు, అనేక రంగాలను గాడిలో పెడుతున్న తరుణంలో బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు ముమ్మరంగా జరుగుతోంది. వివిధ శాఖలకు చెందిన మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వంకనుక ఆయన తన విశేష అనుభవంతో సూచనలు సలహాలు ఇస్తున్నారు. ప్రధానంగా అభివృద్ధి పక్కకు పోకుండా, సంక్షేమం జారిపోకుండా కత్తిమీద సాములా ఇప్పుడు మంత్రి కేశవ్ కసరత్తు చేస్తున్నారు. ఆయా శాఖల కార్యదర్శులతో మంత్రి పయ్యావుల ప్రీ-బ్జడెటరీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. తమ శాఖలకు కావాల్సిన నిధులను.. ప్రవేశపెట్టేబోయే పథకాలను సమీక్షల్లో మంత్రి పయ్యావులకు ఆయా శాఖల మంత్రులు వివరించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించాల్సిందిగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు.. పయ్యావులను కోరారు. ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టులకు నిధుల విడుదల చేసే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఏయే ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలోననే అంశంపై ఓ స్పష్టమైన అవగాహనతో ప్రభుత్వం ఉంది. నీటి ప్రాజెక్టులకు రూ.32 వేల కోట్లు కేటాయించాలని జల వనరుల శాఖ ప్రతిపాదించగా.. అంత పెద్దమొత్తంలో కేటాయింపులు అసాధ్యమని.. ఈ ఏడాదికి రూ.21 వేల కోట్లతో సర్దుకోవాలని నిమ్మలకు పయ్యావుల సూచించారు. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.9,000 కోట్లు, గాలేరు-నగరి, హంద్రీ-నీవాకు చెరో రూ.4,500 కోట్లు, వెలిగొండకు రూ.1,800 కోట్లు ఇస్తామన్నారు. అయితే ఈ కేటాయింపులతో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఇతర చిన్న, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులను ఎలా చేపడతామని నిమ్మల ప్రశ్నించారు. చాలా ప్రాజెక్టుల పనులు ముందుకు సాగవన్నారు. ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రిని కోరారు. గతంలో ఏయే రంగాలను విస్మరించారు, ఎక్కడెక్కడ దుబారా చేశారన్నది గమనించి ముందుకు సాగేలా చర్చలు చేస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ బడ్జెట్‌లో అతిపెద్ద సవాల్‌గా ఉండనుంది. అలాగే వివిధ సంక్షేమ శాఖల్లో అమలు చేయాల్సిన పథకాలు వాటికి అవసరమైన డ్జెట్ కేటాయింపులు చూసుకోవాలి. ఆయా శాఖల మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ఎండీ ఫరూక్ ఇప్పటికే ప్రతిపాదనలు ఇచ్చారు. కాగా మైనింగ్ శాఖకు అవసరమైన నిధులను కేటాయించాలని ఆ శాఖ ఉన్నతాధికారులు మంత్రి పయ్యావులను కోరారు. మైనింగ్ శాఖ నుంచి ఆదాయాన్ని కూడా అదే స్థాయిలో తీసుకురావాలని అధికారులకు మంత్రి సూచించారు. గనుల శాఖ నుంచి వీలైనంత నిధులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశించారు. ప్రాధాన్యతల వారీగా బ్జడెట్ ప్రతిపాదనలు పెట్టాలని మంత్రి కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు పెట్టాల్సి ఉంటుంది.

# మాఠపౌర్ణమితో కుంభమేళాకు పెరగనున్న రద్దీ

- **పౌర్ణమి రోజు నదీ, సముద్రస్నానాలకు శ్రేష్ఠం**

**ప్రయాగరాజ్,ఫిబ్రవరి11( వెలుతురు):**



మాఘ పూర్ణిమ.. కారణంగా కుంభమేళాకు మరింతగా భక్తులు పోటెత్తనున్నారు. ఇప్పటకే రోజుకు కోటిన్నర వరకు పుణ్యస్నానాలకు వస్తున్నారని అంచనా. ఈ నెల 12న మాఘపూర్ణిమ కారణంగా మరింత రద్దీ పెరగనుంది. ఇప్పటికే వందల కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హిందూ పురాణాల ప్రకారం ఈ రోజుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున భగవంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల ఆర్థిక బాధలు తొలగి అష్టైశ్వర్యాల సిద్ధి కలుగుతుందని చెప్తారు. పౌర్ణమి నాడు బ్రహ్మ ముహూర్తంలో స్నానం చేసి సూర్య భగవానుడికి అర్ఘ్యం అర్పించడంఅ వసరమని అంటున్నారు. దీంతో త్రివేణి సంగమానికి భక్తులు పోటెత్తనున్నారు. స్నానానంతరం పూజా కైంకర్యాలను నిర్వహించుకోవడం ఆనవాయితీ. వీలైతే ఏదైనా దేవాలయాన్ని సందర్శించడం వల్ల శుభం కలుగుతుంది. ఈ రోజున చేసే గంగా స్నానానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. కానీ, ఇది అందరికీ సాధ్యపడకపోవచ్చు. కాబట్టి వీలైనవారు నదీ స్నానం చేసుకుని శివకేశవులను ఆరాధించుకోవచ్చు. మాఘ పౌర్ణమి రోజున మద్య మాంసాలకు దూరంగా ఉండాలి. ఎట్టిపరిస్థితుల్లో జీవహింస చేయరాదు. ఇనుప వస్తువులు, నల్లని బట్టలు, వెండి, పాలు, ఉప్పు, సూదులు, కత్తెరలు వంటి పదునైన వస్తువులు బయటకు ఇవ్వకూడదు. ఇలా చేయడం వల్ల శని, చంద్ర దోషాలు వస్తాయని చెప్తారు. వీలైతే వంటకాల్లో ఉల్లి, వెల్లుల్లిని తీసుకోకుండా ఉండాలి. మీ భోజనం మీరే వండుకోవడానికి ప్రయత్నించండి. ఇక ఇతరులను మోసగించడం, దూషించడం, శారీరకంగా, మాటలతో గానీ హింసించడం వంటివి చేయకూడదు. ఇతరులను అకారణంగా నిందించకూడదు. నల్ల దుస్తులు ధరించకూడదు. రాత్రి ఎక్కువ సమయం వరకు మేలుకుని ఉండకూడదు. ఈ రోజు కచ్చితంగా బ్రహ్మ ముహూర్తంలో స్నానం ఆచరించడానికి ప్రయత్నించడం మంచిదని అంటున్నారు. ఇది ఎంతో శ్రేష్ఠమైనదిగా నమ్ముతారు. అవసరంలో ఉన్నవారికి, పేదవారికి అన్న, వస్త్ర దానాలు చేయడం చాలా మంచింది. విష్ణు మూర్తిని పూజించడం, పౌర్ణమి వెన్నెల్లో విష్ణు సహస్రనామం జపించడం ఎంతో మేలు చేస్తుంది. ఈ రోజు చేసే ఉపవాసం వల్ల ఎంతో పుణ్యం కలుగుతుందని శాస్త్రాలు చెప్తున్నాయి. రోజున ఆహారం దానం చేసిన వారికి జీవితంలో ధనానికి, తిండికి లోటు ఉండదని నమ్ముతారు. లక్ష్మీదేవి వారింటిని ఐశ్వర్యంతో నింపుతుందని నమముతారు. పౌర్ణమి రోజున సౌందర్య సాధనాలను దానం చేయడం వల్ల భర్త పిల్లల ఆయుష్షు పెరుగుతుందని ఉత్తరాది ప్రజలు నమ్ముతారు. ఇలా చేయడం వల్ల లక్ష్మి దేవి ప్రసన్నం కలుగుతుందని నమ్ముతారు. మాఠపౌర్ణమి సందర్భంగా కూడా కుంభస్నానానికి వస్తారు. మౌని అమావాస్యతో పాటు ఈరోజుకు కూడా విశేష ప్రాధాన్యం ఉంది.

# మాఘపౌర్ణమితో కుంభమేళాలో ట్రాఫిక్ ఆంక్షలు

- **నో వెహికిల్జోన్‌గా ప్రకటన.. కఠిన నిబంధనలు అమలు**
- **రద్దీని దృష్టిలో పెట్టుకుని భక్తుల రాకపై సిఎం సమీక్ష**

**ప్రయాగరాజ్,ఫిబ్రవరి11( వెలుతురు):**



మాఘ పూర్ణిమతో పాటు కొన్ని రోజుల్లో కుంభమేళా పూర్తికానున్న నేపత్యంలో ప్రయాగ్‌రాజ్‌కు భారీగా భక్తులు తరలిరానున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న ఆ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దానిని దృష్టిలో ఉంచుకొని మాఘ పూర్ణిమ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా యూపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం ఒకరోజు ముందు నుంచే మంగళవారమే ఆంక్షలు విధించారు. ఇప్పటికే గత వారాంతం ఎఫెక్ట్‌తో 350 కి.మీ. దూరం వరకు వాహనాలు నిలిచిన సంగతి తెలిసిందే. వీటన్నింటిని దృష్టిలోపెట్టుకొని అధికారులు కొత్త ఆంక్షలను అమల్లోకి తీసుకువచ్చారు. మంగళవారం ఉదయం 4 గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా మార్పు చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రయాగ్‌రాజ్ మొత్తాన్ని నో వెహికల్ జోన్‌గా మారుస్తామని వెల్లడించారు. శని, ఆదివారాల్లో లక్షల మంది కుంభమేళా యాత్రికులు ఏకంగా 24 గంటలకు పైగా రహదారి పైనే వాహనంలో ఉండిపోవాల్సి వచ్చింది. జబల్‌పుర్-ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవున వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఘటన ప్రపంచంలోనే అతి పొడవైన ట్రాఫిక్ జామ్‌గా చరిత్ర పుటలకు ఎక్కింది. మరో 48 గంటల పాటు ఎవరూ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లొద్దని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ట్రాఫిక్ పరిస్థితులను గూగుల్‌లో చూసుకుంటూ ముందుకుసాగాలన్నారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్, సివనీ, కట్నీ, మైహర్, సాత్నా, రివా జిల్లాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. 50 కి.మీ. మేర దూరం వెళ్లడానికే 10 నుంచి 12 గంటల సమయం పడుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇక, ట్రాఫిక్ ఏర్పాట్ల గురించి సోమవారం రాత్రి ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో పోలీసులు, అధికారులు సమావేశమయ్యారు. 'రోడ్లపై వాహనాలు భారీగా చేరకుండా చూడాలి. రద్దీ లేకుండా చూసుకోవాలి. పార్కింగ్ ప్రాంతాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి' అని సీఎం ఆదేశాలు ఇచ్చారు.


## నీలోఫర్ ఆస్పత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స.

- **27 వారాల గర్భవతికీ అరుదైన శాస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయం నుండి కాపాడిన నీలోఫర్ వైద్యులు.**
- **డాక్టర్లను అభినందించిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ .**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 11:**



అరుదైన శస్త్ర చికిత్స చేసి రోగిప్రాణాన్ని కాపాడిన నిలోఫర్ వైద్యులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. వికారాబాద్ జిల్లాకు చెందిన పేషంట్ వి కవిత(35)కు ఎలెక్టివ్ హిస్టరీ సిజేరియన్ ఆపరేషన్, హిస్టరీ విత్ బ్లాడర్ తో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నిలోఫర్ ఆసుపత్రి యూరాలజిస్ట్ డాక్టర్లు తీవ్రంగా శ్రమించి అరుదైన శాస్త్ర చికిత్స ద్వారా హిస్టరీ విత్ బ్లాడర్ ను రిపేర్ చేశారు. ఈ నెల 1వ తేదీన రక్తస్రావంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్ నుండి నీలోఫర్ హాస్పిటల్ కి వైద్యం కోసం వచ్చిన 27 వారాల గర్భవతి అయిన కవితకు ఇన్ బ్రాకెట్స్ జి ఫోర్, ప్లాసెంటా పర్క్రిటా విత్ బ్లాడర్ ఇన్వెన్షన్ అనే అరుదైన ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నారని నీలోఫర్ వైద్యులు గుర్తించి రోగికి ఈ 10వ తేదీన ఎలక్షన్ ఎలెక్టివ్ హిస్టరీ సిజేరియన్ ఆపరేషన్, హిస్టరీ విత్ బ్లాడర్ రిపేర్, మూత్రాశయం మీద ఉన్న అద్దె చీలికలను యూరాలజిస్ట్ వైద్యులు సరి చేశారు. ఈ




క్రమంలో ఒక కిలో బరువు ఉన్న మగ శిశువుకు జన్మనిచ్చింది. శిశువుకు ప్రస్తుతం ఎన్ఐసియు విభాగంలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం తల్లి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని నిలోఫర్ వైద్యులు తెలిపారు. ఈ అరుదైన శాస్త్ర చికిత్సలో నీలోఫర్ గైనకాలజిస్టు, యూరాలజిస్టులో పాల్గొని విజయవంతంగా శాస్త్ర చికిత్సను పూర్తి చేసినా డాక్టర్లను, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ గార్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు.

# కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ భునిళా సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, ఫిబ్రవరి 11:**
శ్రీ వేంకటేశ్వర స్వామి దయతో ప్రజాలంతా సంతోషంగా ఉండాలని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు, మంగళ వారం నాడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భునిళా సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ను వైభవంగా నిర్వహించారు, ఈ ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరారు, ఈ కార్యక్రమంకు ఏమ్మెల్యే ను కుత్బుల్లాపూర్ గ్రామ మజీ ఎంపీటీసీ భిమగౌని భాస్కర్ గౌడ్ మరియు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన మల్ రెడ్డి రంగారెడ్డి పలువురు నాయకులతో కలిసి వేంకటేశ్వరని దర్మించుకోని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు. ఎమ్మెల్యే రంగారెడ్డి ని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# 153 వ సారి రక్తదానం చేసిన వృక్షజీవి శ్రీ డాక్టర్ మార్కండేయులు



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 11:**
24 నవంబర్ 2024, ఆదివారం రోజున, కాపు, తెలగ, ఒంటరి సంఘం వారి కార్తీక మాస వనభోజన మహోత్సవం లో, "ప్రతిమ సాయి బ్లడ్ బ్యాంక్" వారి చే 'లయన్స్ క్లబ్ విశ్వాస్' వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మార్కండేయులు గారి తో పాటు పద్మశ్రీ డాక్టర్ చంద్రశేఖర్, దొర రాజు, ఛైర్మన్ Oilve మిఠాయి, అల్లం నాగేశ్వరరావు, డాక్టర్ బొగ్గు సురేశ్, డాక్టర్ పెండెం కృష్ణ కుమార్, డాక్టర్ రామ్మోహన్ నాయుడు, డాక్టర్ విజయరంగా, డాక్టర్ నరేశ్, సారంగ పాణి అలాగే వనస్థలిపురం యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మార్కండేయులు 153 వ సారి రక్తదానం చేయడం మాకు సంతోషంగా ఉంది, మేమందరం ఆయనకి అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో డాక్టర్ మార్కండేయులు యువతకు ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వలన ఎలాంటి ఇబ్బందులు ఉండవని సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని కూడా చెప్పడం జరిగింది.

# ఘనంగా థామస్ అల్వా ఎడిషన్ జన్మదిన వేడుకలు



**బడంగ్ పేట్ వెలుతురు ఫిబ్రవరి 11:**
బడంగ్పేట్ లోని ఎమ్మెన్నార్ గార్డెన్ లో. థామస్ హల్వా ఎడిషన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేధావి అంటే ఒక శాతం ప్రేరణ, తొంభై శాతం పరిశ్రమ అనే నానుడికి నిలువెత్తు నిదర్శనమైన మహా శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ గారు విద్యుత్ బల్బ్ ను ఆవిష్కరించిన ఫిబ్రవరి 11వ తేదీని ఎలక్ట్రీషియన్స్ డే గా ప్రపంచమంతా జరుపుకుంటున్నా. మంగళవారం రోజున ప్రపంచ మేధావి థామస్ అల్వా ఎడిషన్ జయంతి మరియు... ఫిబ్రవరి 11వ తారీఖు నాడు బల్బు కనిపెట్టినాడు కావున ఆ రోజును జన్మదినముగా పురస్కరించుకొని. రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నాల్గవ వార్షికోత్సవం పురస్కరించుకొని థామస్ అల్వా ఎడిషన్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకలకు రంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్నటువంటి ప్రవేట్ లో పనిచేసేటి ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు అధిక సంఖ్యలో పాల్గొని. విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి మాట్లాడుతూ సాఫ్ట్వేర్ రంగంలో గానీ ఇండస్ట్రియల్ లో గాని కమర్షియల్ కాంప్లెక్స్ లో గాని గృహ సముదాలవులో గాని పనిచేస్తున్నటువంటి ఎలక్ట్రిషన్ లందరూ వైర్ మెన్ ఫార్మేట్ ను లేక సూపర్వైజర్ పర్మిట్ ను తీసుకోవాలని ఎలక్ట్రిషన్లు ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు మెంబర్ నేమాల బెనర్జీ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఎలక్ట్రిషన్ నైపుణ్యం తో పాటు. ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు ద్వారా వైర్ మెన్ గాని. సూపర్వైజర్ గానీ తీసుకోవాలనిసూచించాడు. ఈనా మాట్లాడుతూ ప్రపంచ మేధావి థామస్ అల్వా ఎడిషన్ పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషమనిఆయన అన్నారు. ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామల శ్రీకాంత్ రెడ్డి అన్నారు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామల శ్రీకాంత్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రావు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కొండ బాల్ రెడ్డి. శేర్లింగంపల్లి అధ్యక్షులు ఉదయ భాస్కర్. రవీంద్ర చారి. మధుసూదన్ చారి. శ్రీధర్ చారి. శ్రీనివాస్ నేత. లక్ష్మణ్. ఎస్.సాయిలు. సుధాకర్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్య ప్రదేశ్ ప్రమాద ఘటనపై సీఎం ఆరా - తీవ్ర దిగ్భ్రాంతి

- **మృతులంతా నగరంలోని నాచారానికి చెందినవారే**

(రాపర్తి భాస్కర్ గౌడ్)







**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11:**
మధ్యప్రదేశ్‌లోని జబల్?పూర్? సమీపంలో (నాగపూర్ – ప్రయాగ్‌రాజ్ జాతీయ రహదారిపై) జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో హైదరాబాద్ నాచారం ప్రాంతానికి చెందినవారు చనిపోయిన ట్లు సమాచారం అందటంతో వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదిలాఉండగా మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని జబల్ పూర్ జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ నాచారం కు చెందిన ఏడుగురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు, కాగా వీరంతా ఒకే మినీ బస్సు లో ప్రయాణిస్తున్న వాహనం ను భారీ ట్రక్కు ఢీ కొట్టడంతో మినీ బస్సు లో ఉన్న బాల కృష్ణ, శశికాంత్,నవీన్,సంతోష్,రవి, మల్లారెడ్డి, ఆనంద్ లుగా అక్కడి పోలీసులు గుర్తించారు,వీరంతా కుంభమేళా కు వెళ్లి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు,

# ప్రజావాణి లో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 11:**
హయత్ నగర్ ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న జలమండలి కార్యాలయంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ లోని పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉన్నచోట్ల కూడా సరైన మెయింటెనెన్స్ లేకపోవడం వల్ల తరచు డ్రైనేజ్ పొంగి మురుగునీరు నీరు రోడ్ల పై ప్రహవిస్తూ ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు,

ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలని జీవన్ రెడ్డి కోరారు,అదేవిధంగా రానున్న వేసవికాల దృశ్య డివిజన్ వాసులకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమం లో డీజీఎం మాధవి ,మేనేజర్ రాజు ,వాహిని మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకాత్మత మానవత సిద్ధాంతం కర్త

- **పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ బాలిదాన్ దివాస్ నిర్వహించిన సంస్థాన్ నారాయణపురం బీజేపీ నాయకులు**



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఫిబ్రవరి 11:**
సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గొల్లురి యాదగిరి సాగర్ ఆధ్వర్యంలో పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ బాలిదాన్ దివాస్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు దాసోజు వెంకటా చారి పాల్గొని మాట్లాడుతూ భారత రాజకీయలకు మార్గదర్శి , సమగ్ర మానవతావాద సిద్ధాంత ప్రతిపాదకుడు భారతీయ జనతా పార్టీ యొక్క పూర్వ రాజకీయ వేదిక అయిన భారతీయ జనసంఘ్ పార్టీ ముఖ్య నాయకుడు దీనదయాళ్ ఉపాధ్యాయ. ఆయన 11ఫిబ్రవరి 1968 మృతిచెందిన రోజును దీనదయాళ్ ఉపాధ్యాయ బాలిదాన్ దివాస్ గా బీజేపీ శ్రేణులు నిర్వహించుకుంటారు. పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ హిందూత్వ పునరుజ్జీవనం యొక్క ఆదర్శాలను వ్యాప్తి చేయడానికి ఉపాధ్యాయ 1940లలో 'జాతీయ విధులు' అనే రాష్ట్ర ధర్మ అనే నెలవారీ మ్యాగ్జైన్ ప్రచురణను ప్రారంభించారు జాతీయ వాదం ప్రాధాన్యతను నాటి నుండే దేశ ప్రజలకు వివరించేవారు. బీజేపీ ముల సిద్ధాంతమైన ఏకాత్మత మానవత సిద్ధాంతం తో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి ఎదిగిందని గుర్తు చేశారు. వారి అడుగుజాడలోనే భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నారు అని అన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదం అంత్యోదయను ప్రతిబింబించేలా పెద ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందేలా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా నాయకులు గూడూరు ఇంద్రసేనారెడ్డి , బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథరెడ్డి, కోగోరి శ్రవణ్ ,నీళ్ల సురేష్, బద్దం సాయికిరణ్ బద్దం రామ్, రాహుల్ ,పాలకూర సాయి తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు బోధుల యాదగిరి కాంగ్రెస్ పార్టీలో చేరిక

- **కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన బోయ రామచంద్రం**

**చౌటుప్పల్ మండలం వెలుతురు ఫిబ్రవరి 11:**
ఐ.ఎన్.టి.యు.సి ముత్యాల గణేష్ కుమార్ మహమ్మద్ చాంద్ పాషా గార్ల ఆధ్వర్యంలో ఈరోజు చౌటుప్పల్ మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు చిరు వ్యాపారుల అధ్యక్షులు బోదుల యాదగిరి బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగినది. ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి చామకూర రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బోయ రామచంద్రం బోదుల యాదగిరి కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. బోయ రామచంద్రం మాట్లాడుతూ ఐ.ఎన్.టి.యు.సి చిరు వ్యాపారులకు ఎప్పుడు అండగా ఉంటుంది. మీ సమస్యలు మన శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో మీకు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వలిగొండ బిక్షం, ప్రధాన కార్యదర్శి మందారం శివ ,పండ్లు హెూల్సేల్ వ్యాపారస్తులు ముక్కిడి వెంకటేశ్వర్లు, ఎండి షాదుల్లా ,ఎండి దస్తగిరి , సలహాదారులు భోగ రాజేష్, అరిసేని బాలరాజు, పాలకూర కృష్ణ, విజయ్ కుమార్ ,శోభన్ ,గుండ్ల రామచంద్రయ్య ,శీను, మల్లేష్, శంకరమ్మ, రాములమ్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచనప్పుడు కుల గణన సర్వే ఎందుకు చేసింద్రు

- **బీసీలను అవమానపరిచిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతాం.**
- **బీసీ నేత జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 11:**
గతంలో మాదిరిగానే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మీరు రిజర్వేషన్లు పెంచినప్పుడు కులగణన ఎందుకు చేసినట్లని ఈ సందర్భంగా మేము ప్రశ్నిస్తున్నాం ?? కేవలం బీసీల ఓట్ల కోసమే 42% రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో పెంచుతామని హామీ ఇచ్చి ఈరోజు మాట మార్చడం తగదని అన్నారు.బీసీలకు రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి స్థానిక తగిన గుణపాఠం చెప్పాలని లింగంగౌడ్ బీసీలకు పిలుపునిచ్చారు.వెంటనే బీసీ ఎమ్మెల్యేలు మంత్రులు ఈ విషయంపై ముఖ్యమంత్రిని నిలదీయాలని కోరారు.

# బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం

- **మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**వెలుతురు, ఎల్ బి నగర్, ఫిబ్రవరి 11:**
మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మరియు ఇతర అధికారులతో మంగళ వారం సమీక్ష సమావేశం ను స్థానిక ఎమ్మెల్యే,మాజీ మంత్రి మహేశ్వరం సబితా ఇంద్రారెడ్డి నిర్వహించారు, ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, డీఈ యాదయ్య, జ్యోతి, వినీల్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



**చౌటుప్పల్ వెలుతురు ఫిబ్రవరి 11:**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో మంగళవారం రోజున రాష్ట్రీయ స్వయంసేవక్ మాజీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త. "పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ"వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఆ మహనీయునికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు మహనీయుని సేవలను గుర్తు చేస్తూ భారతీయ జన సంగ్ కు సిద్ధాంతాలు లేవన్న వారి నోర్లు మూయించడానికి ఏకాత్మత మానవత వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అని కొనియాడారు. యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీమతి కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ నేత, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గారు, గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ రమణ గోని శంకరయ్య గారు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, రికల సుధాకర్ రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఉబ్బు బిక్షపతి, కట్ట కృష్ణ, ఉప్పు ఆంజనేయులు, దిండు భాస్కర్, వనం ధనంజయ, కడవేరు పాండు, పబ్బు వంశీ ,లగ్గోని పాండు, శ్రీధర్, ధనంజయ, సుదర్శన్, శ్రీశైలం ,సీనియర్ నాయకులు కార్యకర్తలు మిత్రులు పాల్గొనడం జరిగింది.

# సుప్రీం వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు

- **ప్రతిపాటి పుల్లారావు**

**అమరావతి, ఫిబ్రవరి11( వెలుతురు):**
నేరచరిత్ర ఉన్న నాయకులు ఎప్పుడు మంచి పాలన అందించలేరని, నేరమయ రాజకీయాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు అని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. హత్యా రాజకీయాల పునాదులపై వైసీపీని జగన్ నిర్మించారని ఆరోపించారు. అవినీతి, విద్వేషమనే కవచాలతో వైసీపీని కాపాడుకుంటున్నారని చెప్పారు. క్రిమినల్ కేసులున్న వారు పాలకులయితే జరిగే నష్ట ప్రభావం రాష్టం గత ఐదేళ్లు చవిచూసిందని అన్నారు. హత్యలు చేసి దర్జాగా పాలన సాగించి, తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నిస్సిగ్గుగా ఎదుటివారిపై బురదజల్లారని మండిపడ్డారు. అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని వంచించి రాష్ట్రాన్ని దోచేసి అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. సమాజంలో ఉండటానికే పనికిరాని వారిని అందలం ఎక్కిస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందో ఇప్పటికైనా ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

# ఏ పని చేసిన చదువు, విజ్ఞానం అవసరము : డా., పెండెం కృష్ణ కుమార్

**సూర్యాపేట వెలుతురు ఫిబ్రవరి 11:**

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ విభిన్న పాత్రాభినయ కళాకారులు, 400 పాత్రల నటులు, రచయిత, సమాజ సేవకులు, పర్యావరణవేత్త డా., పెండెం కృష్ణ కుమార్ ఎండ్లపల్లి లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విచ్చేసి అవసరమైన జాతీయ నాయకుల చిత్రపటాలు సరస్వతి దేవి, భారతమాత, ఫ్రీడమ్ ఫైటర్స్, సర్వేపల్లి రాధాకృష్ణ, శ్రీనివాస రామానుజన్, సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే, నెహ్రూ, సమరయోధులు ప్రొఫెసర్ జయశంకర్ వంటి చిత్రపటాలు ఆట వస్తువులు రింగ్ బాల్స్, స్కిప్పింగ్ రోప్స్, చెస్ బోర్డ్ వాటర్ క్యాన్, మెడికల్





కిట్, పెద్ద గోడ గడియారం, వరల్డ్ మ్యాప్ ఇండియా మ్యాప్ తెలంగాణ మ్యాప్ లు మరియు అందరికి 15 కేజీల బరువు మోయగల రీయుజబుల్, వాషబుల్ క్లాత్ సంచులు అందచేశారు.

ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు వారి మానసికోల్లాసానికి విజ్ఞానం వికసించడానికి చదువు, విజ్ఞానముతో పాటు క్రీడలు శారీరక దృఢత్వంనకు, ఆరోగ్యముగా ఉండడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని కాబట్టి ప్రతి ఒక్కరు విదిగా విద్యార్థిని విద్యార్థులు ఆటలు ఆడటం అలవర్చుకోవాలని మంచి జ్ఞానాన్ని సంపాదించి దేశభక్తిని పెంచుకొని భవిష్యత్తులో గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు.

ఈ సందర్భంగా హెడ్మాస్టర్ విడెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత మన భారత దేశ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది మురము గారిచే ప్రశంసలు పొంది రాష్ట్రపతి ఆహ్వానం మేరకు ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ నందు 40 నిమిషాలు ప్రత్యేకంగా సమావేశం జరిపిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గిన్నిస్ బుక్ లోకి నాలుగు సార్లు పొంది, ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో సేవలందిస్తూ పర్యావరణము కొరకు లక్షల క్లాత్ బ్యాగులు తన సొంత నిధులతో ఇప్పటివరకు ఎన్నో సేవలు అందించి అన్ని తన సొంత నిధులతో చేయటం ఎంతో గొప్ప విషయమని కృష్ణకుమార్ ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమస్థాన్ కు సాగు నీటి సమస్య

- తుఫాన్ వస్తే గాని వర్షం పడదు
- ఏండ్లుగా సాగు నీటి కి ఇబ్బందులు
- అయిన స్పందించని అధికారులు- పాలకులు
- రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న నీటికి కటకట లే
- సాగు నీటి కష్టాలు తీర్చేందుకు చర్యలు చేపట్టాలి
- ఎప్పుడు కరవు మండలం గానే సమస్థాన్
- కరువుకు బోరుబావి ఎండే...
- ఎండిన పైరు పశువుకు మేతయ్యే
- రైతు బతుకు అప్పులపాలయ్యే...

**మునుగోడు నియోజకవర్గం సమస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రైతు అంతటి గాలయ్య గాధ ఇది.**




మునుగోడు నియోజకవర్గం సమస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రైతు అంతటి గాలయ్య గాధ ఇది.

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11:**
పేరుకు పెద్ద ఊరికి దిబ్బ లా తయారు అయ్యింది అ మండలం, ఇక్కడ తుఫాన్ వస్తే గాని వర్షం పడదు. సాగు నీరు వనరులు లేని కారణంగా రైతులు తమ భూములను సాగు చేయలేక బీడ్లు మారుతున్నాయి, అయినా ప్రభుత్వం స్పందించి ఇక్కడి ప్రాంతానికి సాగునీరు అందించే ప్రయత్నం చేయడం లేదు, ఇది ఇక్కడో తెలంగాణ రాష్ట్రంలోని మారు మూల ప్రాంతం కాదు, రాష్ట్ర రాజధాని కూత వేటు దూరంలోనే ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా సమస్థాన్ నారాయణ పూర్ మండలం దుస్థితి, పైగా మునుగోడు నియోజకవర్గం గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉండేది ,ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లాలోకి మారింది, కానీ ఇక్కడ పరిస్థితులు మాత్రం మారడం లేదని ప్రజలు అంటున్నారు, మును గోడు నియోజక వర్గం లో ఉన్న మండలాలు వీడి పోయి సమస్థాన్ నారాయణ పూర్, చౌటుప్పల్ మండలాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నాయి, మిగతా మండలాలు మునుగోడు, చందూర్, నాంపల్లి, మర్రిగూడ మండలాలు నల్గొండ జిల్లాలో ఉన్నాయి, కానీ చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లోం చి పిల్లాయి పల్లి కాలువ సాగు నీటీ వనరులుండగా సమస్థాన్ నారాయణ పూర్ మండలం కు ఎలాంటి సాగు నీటి వనరులు లేకుండా పోయాయి, పై గా రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు కరువు మండలాల జాబితా ప్రకటించిన అ జాబితాలో సమస్థాన్ స్థానం స్థిరం గా ఉంతుంది, మండలానికి సాగు నీటి సమస్య తీవ్రంగా ఉంటుంది, దీని వల్ల ప్రతి వేసవి కాలంలో రైతులతో పాటు ప్రజలు నీటి కష్టాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, గత వర్ష కాలంలో ఇక్కడ తక్కువ వర్షపాతం నమోదు కావడంతో నేడు రైతులు సాగుకు ప్రజలు తాగుకు ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు, వేసవి కాలం మొదలు కావడంతోనే రైతులు సాగు కు ప్రజలు త్రాగుకు నీరు కటకటలను ఎదుర్కొంటున్నారు, మండలంలో సరైన వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు, అలాగే రైతులు తాము సాగు చేసిన పంటలకు నీటి కొరత రావడంతో పంటలు ఎండి పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, దీంతో తామ పంటలు ఎండి పోవడంతో వాటిని రైతులు పశువులకు మేతగా పెడుతున్నారు, సక్రమంగా పండని పంటలను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు, దీంతో పంటపొలాలు బీడు భూములుగా మారుతున్నాయి, పై గా ఉన్న పంటలకు నీటి ఎద్దడి కారణంగా పంట నష్టం వాటిల్లుతోంది , దీంతో రైతులు తమకు ఉన్న పంటలను పశువులకు మేతగా వేస్తున్నా పరిస్థితులు ఇక్కడ కనిపించడం దృశ్యం గా మారిపోయింది, అనేక సంవత్సరాలుగా రైతులు ఇక్కడి ప్రజా ప్రతినిధులు, అధికారులను సంప్రదించి సాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వసుతున్న వారి సమస్యలు ఎండమావిగానే ఉంటున్నాయి, సమస్థాన్ నారాయణ పూర్ మండలంలో నేడు కరువు విలయతాండవం చేస్తోంది, రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉన్న ఇక్కడి రైతులకు నీటి కష్టాలు తీరడం లేదు, ప్రభుత్వాలు మారడం తప్ప రైతులకు ఎటువంటి ప్రయోజనం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు, మండలానికి ఇరు వైపులా ఉన్న మండలాలకు సాగు నీటి సౌకర్యం ఉన్న సమస్థాన్ మండలంకు సాగు నీటి సౌకర్యం లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, మండలంలో గతంలో నీళ్ల కొండ చెర్వు ను సాగు నీటి రిజర్వువాయుగా మార్చాలని రైతులు డిమాండ్ చేస్తూ అనే పోరాటాలను నిర్వహించారు, కానీ ప్రభుత్వం, అధికారులు పట్టించుకోలేదు అంతే కాకుండా మండలానికి నక్కల గండి, డిండి ప్రాజెక్టుల తో పాటుగా మర్రిగూడ మండలంలోని ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు వస్తే రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉందని తెలిపారు, అలాగే చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో సరఫరా చేసే పిల్లాయి పల్లి కాలువ ద్వారా చౌటుప్పల్ మండలంలోని తంగడపల్లి గ్రామానికి చెందిన చెర్వు ను నింపి తద్వారా నారాయణ పూర్ మండలం లోని చెరువులకు నీటిని సరఫరా చేయాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను రైతులు డిమాండ్ చేస్తున్నారు, అదేవిధంగా మండల పరిధిలోని గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారాలు కావాలని రైతులు మళ్లీ ఆందోళన బాట పట్టే అవకాశం ఉంది, ఇక్కడ దశాబ్ద కాలంగా సాగు నీటికి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే లేడు అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు, సమస్థాన్ రైతులకు ప్రభుత్వం సాగు నీటి సమస్య పరిష్కారం చేయాలని లేని పక్షంలో రైతులు తీవ్ర ఆందోళన కార్య క్రమాలను చేపట్టాలని యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది,

# విద్యార్థుల పాలిట శాపంగా మారిన అంగన్వాడి బిల్డింగ్

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 11**
చిన్న రూమ్ లో మూడు అంగన్వాడి కేంద్రాల?60 మంది చిన్నపిల్లలకు ఒకే చిన్న గది అందులో వీరికి కావలసిన మెటీరియల్ వీరికి కావలసిన పప్పులు, గుడ్లు, బాలమృతం, పాల ప్యాకెట్లు, వంటగ్యాసు గర్భిణీ స్త్రీలకు, లాక్టేషన్ స్త్రీలకు అదే చిన్న రూమ్ లో వంటలు పెట్టడం చిన్నపిల్లలకు సరైన ఆక్సిజన్ అందక ఇరుకు రూములో, అవస్థలు పడుతున్న చిన్నపిల్లలు వాస్తవానికి గత ప్రభుత్వం పాఠశాలల్లో, అంగన్వాడి సెంటర్లు ఉండాలని జీవో తీసుకురావడం ద్వారా, ఎన్నారం గ్రామంలో ఉన్న మూడు అంగన్వాడి సెంటర్ లను ప్రాథమిక పాఠశాలలో, శిథిలావస్థలో ఉన్న నాటి ప్రజా ప్రతినిధులు కేటాయించారు. దానిని రిపేర్ పేరుతో ప్లాస్టరింగ్ చేసి అదే చిన్న రూమ్ లో, మూడు అంగన్వాడీ సెంటర్లను ఏర్పాటు చేసినారు. అంగన్వాడి వన్ 16 మంది పిల్లలు అంగన్వాడి రెండు 14 మంది పిల్లలు, అంగన్వాడి మూడు 13 మంది పిల్లలు, ఉన్నట్లు అంగన్వాడి సెంటర్ ను విజిట్ చేయడానికి వెళ్ళిన, స్థానిక రిపోర్టర్కు చెప్పిన వివరాలు వాస్తవానికి, ఒక్కొక్కరు రిజిస్ట్రేషన్ పేరుతో ఎక్కువ మంది విద్యార్థులను చూపిస్తూ వారికి కావలసిన మెటీరియల్స్ గర్భిణీ స్త్రీలు, లాక్టేషన్ స్త్రీల పేరుతో వారికి కావలసిన అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు రికార్డుల్లో మాత్రం పొందుపరిచినారు. వాస్తవానికి మూడు సెంటర్లో కలిపి సుమారుగా పదిమందిలోపు మాత్రమే లాక్టేషన్ గర్భిణీ స్త్రీలు సెంటర్లో ఉన్నట్టు స్థానిక గ్రామ ప్రజలు తెలిపినారు. వీరికి కావలసిన పప్పు దినుసులు తోటలకు కావలసిన స్థలం రికార్డుల్లో చూపిస్తూ, దానికి కావలసిన డబ్బులను డ్రా చేస్తున్నారు. వాస్తవానికి ముగ్గురికి కలిసి సుమారుగా మూడు గంటల స్థలం ఉండాలి. ముగ్గురికి కలిసి మూడు గజాల స్థలం కూడా లేదు. ఎలాంటి తోటలు కూడా వేయలేదు. ఎలాంటి ఆకుకూరలు పండించడం లేదు. ముగ్గురు కలిసి మూడు గ్యాస్ సిలిండర్లను పొయ్యిలను వాడుతున్నట్లు రికార్డుల్లో చూపిస్తున్నారు. తప్ప ముగ్గురు కలిసి ఒకే దానిపై వంట చేస్తున్నారని స్థానిక ప్రజలు తెలిపినారు. వీరికి కావలసిన మూత్రశాలలు కూడా సరిగ్గా లేవు, వారి పరిసరాల ప్రాంతం పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నది వారికి ఉన్న పలుకుబడి ద్వారా అంగన్వాడి సెంటర్ కు ఎవరైనా విసిట్ చేయడానికి వస్తే వారి ద్వారా వారికి ఫోన్లు చేయించి మేనేజ్ చేసుకుంటున్నారు.
వాస్తవానికి ముగ్గురు సెంటర్లకు మూడు రూములు ఉండాలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎన్నారంలో సుమారు 74 మంది విద్యార్థులకు ఐదు రూములు కలవు అందులో ఒక రూమ్ హెడ్మాస్టర్ కు వారికి కావలసిన మెటీరియల్స్ కు వెళ్లగా మరో రూంలో రెండు క్లాసులు ఏర్పాటు చేయగా వరండాలో మరో రెండు క్లాసులు ఏర్పాటు చేసినారు.
స్థానిక హెడ్మాస్టర్ వారి పిల్లలకు విద్యాబోధన ఏ విధంగా చేయాలో అర్థం కాక ఎన్నోసార్లు గ్రామ అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లగా వారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. వాస్తవానికి ఎన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 14 రూములు ఉన్నవి. అక్కడ స్ట్రెంత్ మాత్రం 33 మంది విద్యార్థులు 8 మంది టీచర్స్ ఆరు రూములు ఖాళీగా ఉన్నాయి. రెండు రూములను ఒకటి ఐకెపి సెంటర్కు కేటాయించగా మరొకటి దేవాలయానికి సంబంధించిన మెటీరియల్ కు ఆ రూమ్ లో వేయడానికి ఇచ్చారు. ఇదే మిటని రిపోర్టర్ హెడ్మాస్టర్ ప్రశ్నించగా ఇది గ్రామ పెద్దల నిర్ణయం అని




అన్నారు వాస్తవానికి మూడు అంగన్వాడీ సెంటర్లను ఇక్కడికి కేటాయిస్తే విద్యార్థులకు కావలసినంత స్వేచ్ఛ ఉంటుంది. మూడు అంగన్వాడి సెంటర్లకు మూడు రూములు కేటాయించితే వారికి కావలసిన ఆటస్థలం కూడా ఆ రూమ్లో వారికి ఉంటుంది. వారికి చక్కని విద్యాబోధ నేర్పవచ్చు ఊరి నుంచి సుమారు 500 మీటర్ల దూరం లేని పాఠశాలకు అంగన్వాడి టీచర్లు వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉన్నారు. వారికి ఆకుకూరలు పెంచుకోవడానికి కావలసినంత స్థలం అక్కడ ఉంటుంది. ఏది ఏమైనా విద్యార్థుల పాలిట శాపంగా మారిన ఎన్నారం అంగన్వాడి కేంద్రాలు తక్షణమే అధికారులు స్పందించి ఆ అంగన్వాడి సెంటర్లను విసిట్ చేసి శాశ్వత పరిష్కారం చూపించాలని వారు మెయింటెనెన్స్ రికార్డులు ఒక్కసారి పై అధికారులు చెక్ చేసి మెనూ చాటు ప్రకారం విద్యార్థులకు కావలసిన నాణ్యమైన, భోజనం నాణ్యమైన, వాటర్ నాణ్యమైన, స్నాక్స్ ఇప్పించాలని లాక్టేషన్ గర్భిణీ స్త్రీలకు కావలసిన నాణ్యమైన పౌష్టిక ఆహారం ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా పోస్టర్ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**వెలుతురు న్యూస్ సూర్యాపేట ఫిబ్రవరి 11**
సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా పోస్టర్ ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెఫర్ ఇంటర్ నెట్ డే అనేది ఆన్ లైన్ భద్రత, డిజిటల్ సంరక్షణ ప్రాధాన్యతను ప్రజలకి అవగాహన కల్పించటానికి చేపడుతున్న కార్యక్రమం అని అన్నారు.ఆధార్, పాన్ లేదా బ్యాంక్ వివరాలకు సంబందించిన ఓ టి పి ని ఎవరైనా ఫోన్ లో అడిగితె చెప్పవద్దని, డబ్బులు చెల్లించ్చేటప్పుడు క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి చెల్లించాలని, ఆన్ లైన్ లో ఎవరికి వ్యక్తగత సమాచారం పంచుకోరాదని,తెలియని వారు ఏమైనా ఆన్ లైన్ లింక్ లు పంపితే వాటిని వెంటనే తొలగించాలని,ఆన్ లైన్ లో తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ ఆదాయం వస్తదనే అఫర్లను నమ్మవద్దని ఈ సందర్భంగా సూచించారు. సైబర్ నేరాల వళ్ళ ఎవరికైనా సమస్య ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రి నెంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలని తదుపరి అధికారులు సమస్యని పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు.సైబర్ హైజీన్ అనేది వ్యక్తులు తమ ఫోన్, కంప్యూటర్ తదితర పరికరాలలో వ్యక్తిగత సమాచారాన్ని హ్యాకింగ్, మాల్వేర్ వంటి వాటి నుండి సంరక్షించుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్ టిడెంట్లు శ్రీనివాస రాజు , పద్మారావు, యల్ డి యం బాపూజీ, ఈ డి యం గఫార్, ఎన్ఐసి సిబ్బంది అర్షద్, లావణ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వివరాలు నమోదు లో ఎలాంటి తప్పులు దొర్లరాదు

- అర్హత గల విద్యార్థులకి రవాణా సౌకర్యం.
- సి ఆర్ పి, యం ఐ యస్ కో ఆర్డినేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకి వర్క్ షాప్ నిర్వహణ.
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**వెలుతురు న్యూస్ సూర్యాపేట ఫిబ్రవరి 11**
విద్యార్థుల వివరాలు ఆన్ లైన్ నమోదు లో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ పర్మేషన్ సిస్టం పర్ ఏడ్యూకేషన్ ప్లస్ (UDISE+) కి సంబంధించి సి ఆర్ పి, యం ఐ యస్ కో ఆర్డినేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు నిర్వహించిన వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ UDISE + లో విద్యార్థుల వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు,పాఠశాల మౌళిక సదుపాయాలకి సంబందించిన వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా పాఠశాల నుండి సేకరించి జిల్లా కార్యాలయానికి పంపించాలని అన్నారు. అఫార్ ఐ డి (APAAR ఆటోమెటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) లకి సంబంధించి త్వరగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఇంటర్ యాక్టివ్ ప్లాట్ ఫైనాన్స్ లో భాగంగా మంజూరైనా డిజిటల్ టి వి లను ఉపయోగించి విద్యార్థులకు డిజిటల్ తరగతులు భోదించాలని సూచించారు. పి జి ఐ (పర్ ఫార్మింగ్ గ్రేడింగ్ ఇండెక్స్ )లో వెనుకంజలో ఉన్నందున పాఠశాల స్థాయిలో వివరాలు కచ్చితంగా సేకరించి యాప్ లో నమోదు చేయాలని సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనులన్ని ఫొటో క్యాప్చర్ లను యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పాఠశాలకి రవాణా సమస్య తో ఇబ్బంది పడే విద్యార్థుల కొరకు ప్రతి విద్యార్థికి ప్రభుత్వం రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ అన్నారు. ప్రాధమిక పాఠశాల నుండి విద్యార్థి ఇంటికి 1 కి. మి దూరంగా ఉన్న విద్యార్థులను, ప్రాధమికోన్నత పాఠశాల నుండి 3 కి. మీ. లు, అలాగే ఉన్నత పాఠశాల నుండి విద్యార్థి ఇంటికి 5 కి. మీ. లు ఉన్న విద్యార్థులని త్వరగా గుర్తించి జాబితాను పంపించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి ఆశోక్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఎస్ పి కాల్వ మరమ్మత్తులను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి



**వెలుతురు న్యూస్ సూర్యాపేట ఫిబ్రవరి 11**
11-02-2025 ఈరోజు నూతనకల్ మండల కేంద్రంలోని జాల్ తండా గ్రామపంచాయతీలో ఎస్సారెస్పీ 19 ఎడమ కాలువ మరమ్మతులను తుంగతుర్తి శాసనసభ్యులు అభివృద్ధి ప్రాధాత ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశాల మేరకు నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఈరోజు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ణజజ% కార్యదర్శి గూగులోత్ కృష్ణ నాయక్, గుగులోతు రాజు నాయక్, నూతనకల్ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, కొరివి గంగయ్య యాదవ్, దేవరకొండ సాయి మాజీ ఉపసర్పంచ్ మంగ్య నాయక్, నీమా,గూగులోతు వీరన్న ,గుగులోతు రవి, గూగులోత్ కీమా, బాల్ సింగ్, దామోదర్ నాయక్ ,సదర్ నాయక్, మదర్ నాయక్, మహేష్, 6 వార్డు వీరన్న,లింగ, అప్ప నాయక్, పంతు నాయక్,మాన్సింగ్, లక్ష్మ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రకటించిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కలసిన వీరమల్ల రామ్ నర్సింహా గౌడ్.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 11**

భారత దేశంలోని ప్రముఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, రామకృష్ణపురం డివిజన్(20)లి చేందిన,తెలంగాణ ఉద్యమకారుడు,గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,భారస పార్టీ రాష్ట్ర నాయకుడు,సామాజిక కార్యకర్త, తెలంగాణ రాష్ట్ర గౌరవ హైకోర్టు న్యాయవాది వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్ ప్రతిష్టత్మకమైన డాక్టరేటు పట్టా (Ph,D) పొందరు, ఇటీవల ఓయూ న్యాయ కళాశాల ఆవరణలో సంబంధిత ప్రొఫెసర్లు వీరమళ్ళ రామ్ నర్సింహాగౌడ్ కు డాక్టరేట్ పట్టాను విడుదల చేశారు,అదేవిదంగా ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాల ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి పర్యవేక్షణలో న్యాయశాస్త విభాగంలో భారతదేశంలోని చిన్నపిల్లలపై నేరాలు–నివారణ అనే అంశంపైన గత ఆరు సంవత్సరాల నుండి పరిశోధన చేసి సమర్పించిన పత్రాలకుగాను అయన డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా భారస పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని ఎర్రవెల్లిలోని తన నివాసంలో కలసి,ఆశీర్వాదం పొంది, అయన చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ప్రస్తుతం రామ్ నర్సింహా గౌడ్ "తెలంగాణ రాష్ట్ర గౌరవ హైకోర్టు అద్వకేట్ గా, మరియు కొన్ని సంవత్సరాల నుండి రాజకీయ–సామాజిక కార్యకర్తగా కొనసాగుతున్నరు., డాక్టరేట్ పట్టాను అందుకోవడం పట్ల తన తలిదండ్రులు వీరమళ్ళ శ్రీరాములుగౌడ్ –ముత్తమ్మ, పాటు భార్య కల్పన, న్యాయ కళాశాల ప్రొఫెసర్లు,ఇతర కుటుంబసభ్యులు,బంధు – మిత్రులకు, భారస పార్టీ శ్రేణులకు ఆయన ధన్యవాదములు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలలో అన్న ప్రసన్న కార్యక్రమం



**చింతపల్లి వెలుతురు ఫిబ్రవరి 11:**

చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్) రెండవ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుగుణ హాజరై మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాదేపల్లి స్వప్న, ఆయా బక్కమ్మ తల్లులు పాల్గొన్నారు.

## బెస్ట్ ప్రజెంటేషన్ స్పీకర్ గా అవార్డు



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 11 :**

సంగారెడ్డి జిల్లా :– గంపా నాగేశ్వర్ రావు స్థాపించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ బంధంరావూరి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 189వ బ్యాచ్ ట్రైనింగ్ హైదరాబాద్ లోని మినర్వా గ్రాండ్ స్టార్ హెూటల్లో ఫిబ్రవరి 8, 9, రెండు రోజుల పాటు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ స్కిల్స్ నేర్పించారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మధురా చౌహాన్ ట్రైనింగ్లో పాల్గొన్న 37 మందిలో బెస్ట్ ప్రజెంటేషన్ స్పీకర్ గా సెలెక్ట్ కావడంతో ఇంపాక్ట్ నిర్వాహకుల చేతుల మీదుగా అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా మధుర చౌహాన్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో స్టూడెంట్స్ ను మోటివేషన్ చేస్తానన్నారు.

# పెద్దగట్టు జాతర సందర్భంగా జాతీయరహదారి 65 పైవాహనాల మళ్లింపు

### రూట్ మ్యాప్ చేసిన సూర్యాపేట జిల్లా పోలీసులు

**16-02-2025 రోజు తెల్లవారు జాము నుండి జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్ళింపు అక్షలు ఉంటాయి.**

- వాహనాల మళ్లింపు, వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాటు.
- భక్తులు, వాహనదారులు పోలీసు వారి సూచనలు పాటించాలి.
- (NH) 65 పై హైద్రాబాద్-విజయవాడ వెళ్ళే వాహనాలు నార్కట్ పల్లి, నల్గొండ మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ ల మీదుగా మళ్లింపు.
- సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**వెలుతురు న్యూస్ సూర్యాపేట ఫిబ్రవరి 11**

తెలంగాణ రాష్ట్ర రెండవ అతిపెద్ద జాతర దురాజుపల్లి పెద్దగట్టు జాతర ఫిబ్రవరి 16వ తేదీ నుండి జరగనున్న సందర్భంగా జాతీయరహదారి (NH) 65 పై సూర్యాపేట జిల్లా పోలీసులు వాహనాల మళ్లింపు కు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగినదని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపినారు. జాతీయరహదారిపై వాహనాల మళ్లింపు, జాతరకు వచ్చే వాహనాల పార్కింగ్ స్థలాలకు సంభందించి రూట్ మ్యాపు లను సిద్దం చేయడం జరిగినదన్నారు. జాతర సందర్భంగా రోజు మూడు విడతల్లో 24 గంటలు పోలీసు బందోబస్తు నిర్వర్తిస్తాం అన్నారు. ప్రజలు , భక్తులు, వాహనదారులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలని అన్నారు. తేది: 16-02-2025 రోజు తెల్లవారు జాము నుండి జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్ళింపు అక్షలు ఉంటాయన్నారు. వాహనాల మళ్లింపులను వాహనదారులు గమనించాలని కోరారు.

పెద్దగట్టు జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వాహనాల




మళ్లింపు

**జాతీయరహదారి(NH 65 ) పై ముఖ్యమైన మళ్ళింపు.**

**మళ్ళింపు (1) నార్కట్ పల్లి వద్ద :-** హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్ళు వాహనాలను నార్కట్ పల్లి వద్ద మళ్లించి నల్గొండ వైపు గా మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ మీదుగా విజయవాడ కు పంపడం జరుగుతుంది.

**మళ్ళింపు (2) కోదాడ వద్ద :-** విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళే వాహనాలను, కోదాడ వద్ద మళ్లించి హుజూర్నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్ పల్లి మీదుగా హైద్రాబాద్ మళ్ళించడం జరిగినది.

**మళ్ళింపు (3) :-** హైద్రాబాద్ నుండి ఖమ్మం వెళ్ళే వాహనాలను టేకుమట్ల వద్ద జాతీయరహదారి 365 BB మీదుగా వెళ్లాలి.

**సూర్యాపేట-కోదాడ వెళ్ళే వాహనాల మళ్ళింపు:**

కోదాడ, మునగాల, గుంపుల మీదుగా సూర్యాపేట పట్టణానికి వచ్చే ఆర్టీసీ బస్సులు, ఇతర చిన్న ప్రజా రవాణా వాహనాలు SRSP కెనాల్ నుండి బీబిగుడెం వద్ద నుండి సూర్యాపేట పట్టణానికి పంపడం జరుగుతుంది. సూర్యాపేట పట్టణం నుండి కోదాడ వెళ్ళే ఆర్టీసీ బస్సులు, ప్రజా రవాణా వాహనాలు కుడ కుడ గ్రామం మీదుగా ఐలాపురం వద్ద ఖమ్మం జాతీయరహదారి మీదుగా రాఘవపురం స్టేజి నుండి నామవరం గ్రామం మీదుగా జాతీయరహదారి 65 పై గుంజలూరు స్టేజి వరకు మళ్లించి కోదాడ, విజయవాడ వైపుకు పంపించడం జరుగుతుంది.

**– జాతరకు వచ్చు భక్తుల వాహనాల పార్కింగ్ నిమిత్తం పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగినది.**

**మొదటి పార్కింగ్ ప్రదేశం :**
సూర్యాపేట మీదుగా జాతర కు వచ్చే భక్తుల వాహనాలను (NH) 65 మీద గల హెచ్.పీ పెట్రోల్ బంక్ నుండి రాంకోటి తండాకు వెల్లు మార్గంలో వాహనాల పార్కింగ్ కు ద్విచక్ర వాహనాలను, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల కోసం పార్కింగ్ స్థలం ఏర్పాటు.

**రెండవ పార్కింగ్ ప్రదేశం :**
గరిడేపల్లి, పెనపహడ్ వైపుగా జాతర కు వచ్చే భక్తుల వాహనాలను కలక్టర్ పాత కార్యాలయం వెనుక గల స్థలంలో భారి పార్కింగ్ స్థలం ఏర్పాటు.

**మూడవ పార్కింగ్ ప్రదేశం :**
కోదాడ, మునగాల, గుంపుల వైపుగా జాతర కు వచ్చే భక్తుల వాహనాలను ఖాసింపేట గ్రామం వెల్లు మార్గంలో పార్కింగ్ స్థలం ఏర్పాటు.

**నాలుగోవ పార్కింగ్ ప్రదేశం :**
మోతే, చివ్వేంల మీదుగా జాతరకు వచ్చే భక్తుల వాహనాలను చివ్వేంల మీదుగా మళ్లించి మున్యానాయక్ తండా వద్ద(గట్టుకు వెనకాల) పార్కింగ్ స్థలం కేటాయించడం జరిగినదని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చెప్పారు.

# నిఘా నేత్రాలతో నేరాలకు చెక్





**కొల్చారం, వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 11**

మండల పరిధిలోని పోతన శెట్టిపల్లి ఏడుపాయల టీ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నూతన సీసీ కెమెరాలు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ చూపిన ప్రత్యేక చొరవ, ప్రోత్సాహంతో పోతంశెట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుకాణా సముదాయాల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ, సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేసిన ఎస్ఐ గౌస్ను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ రోడ్డు భద్రత, భక్తుల సంక్షేమానికి, దొంగతనాల నివారణకు నిఘా నేత్రాలు ఉపయోగపడతాయన్నారు. ఎడపాయల దేవస్థానం మూలంగా రెండు మూడు సంవత్సరాలుగా పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద అభివృద్ధి జరిగిందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, హైదరాబాద్ కు దగ్గరగా ఉండటం వలన సందర్శకుల రాకతో అభివృద్ధి పుంజుకుంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా చిరు వ్యాపారస్తులకు, ఆటో డ్రైవర్లకు ఉపాధి దొరుకుతుందన్నారు. వ్యాపారస్తులు సందర్శకులతో మర్యాదగా మసులుకోవాలని, ఆటో డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పలు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్,




పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు, సీనియర్ నాయకులు గౌరీ శంకర్, ఇతర పోలీసులు పోతంశెట్టిపల్లి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకి కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ఎస్ నాయకుడు ఎండీ యాకుబ్

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 11:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు, ఉద్యమకారుడు మహమ్మద్ యాకూబ్ తనయుడు మహమ్మద్ ఫహాద్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆర్థిక సహాయంతో బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్ (బిడిఎస్ )కోర్సులు పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించాడు.. మంగళవారం హైదరాబాద్లోని హరీష్ రావు నివాసానికి వెళ్లి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని కలిసి వారి ఆశీస్సులు తీసుకొని వారి చేతుల మీదుగా పట్టా పొందారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఆర్థిక సహాయం చేసినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచిగా చదివి ప్రయోజకుడు అయ్యాడని శాలువా కప్పి సన్మానించి, మిఠాయి తినిపించి అభినందించారు. పేదవారికి ఉచితంగా వైద్యం చేయాలని డాక్టర్ ఫహాద్ ను హరీష్ రావు కోరారు. ఉద్యమకారుడిగా పార్టీకి సేవలు అందించినందుకు ,ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న తనను గుర్తించి కుమారుడి ఉన్నత చదువుకు ఆర్థిక సహాయం అందించినందుకు మంత్రి హరీష్ రావుకి మహమ్మద్ యాకూబ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ పాల్గొన్నారు.



## కుంభమేళాలో స్నానమాచరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

- రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 11:**

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళలో పుణ్య స్నానాల కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కుంభమేళలో పాల్గొని పుణ్య స్నానాలను ఆచరించారు. ఈ సందర్భంగా సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ మహా కుంభమేళలో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించడంతో తన జీవితం ధన్యమైందని అన్నారు.ప్రతి ఒక్కరి జీవితంలో ఈ ఘట్టం చారిత్రాత్మక క్షణం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు,జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని మొక్కులు చెల్లించి పుణ్య స్నానం ఆచరించడం జరిగిందన్నారు.



# ఉర్సులతో పరమత సహనం పెరుగుతుంది

- కాంగ్రెస్ నాయకులు గొంకటి శుక్లవర్ధన్ రెడ్డి

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 11:**

పిర్ గైబ్ సాహెబ్ ఆశీస్సులతో లోక కల్యాణం జరిగి ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులందరు పడి పంటలతో కళకళలాడలని వికాస్ సొసైటీ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకులు శు క్లవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ ప్రసిద్ధిగాంచిన హాజ్రత్ పిర్ గైబ్ సాహెబ్ ఉర్సు ఉత్సవాల్లో న్యాల్కల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి హాజరై దర్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని జియారత్ చేశారు. ఈ సందర్భంగా శుక్లవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉర్సులు పరమత సహనానికి ప్రతీక అని, ఇలాంటి ఉత్సవాలతో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా నిలుస్తాయని, ప్రజల సుఖ సంతోషాలు కోసం పిర్ గైబ్ సాహెబ్ ఓ వేదిక అవ్వాలని ఆకాంక్షించారు. జియారత్ అనంతరం వారికి దర్గా కమిటీ ముతవల్లి యూనిస్ ఖాన్, అధ్యక్షుడు మొహమ్మద్ మాక్సుద్ అలీ శాలువకప్పి, పూలమలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి భాస్కర్ రెడ్డి, పట్టణ నాయకులు గొంకటి శుక్లవర్ధన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి మొహమ్మద్ గౌసోద్దీన్, సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫియోద్దీన్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న మంచిర్యాల ఎల్ఐసి ఏజెంట్లు

- ఏఓఐ నాయకత్వంలో దేశ రాజధానిలో ధర్నా




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 11**
ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో మంగళవారం రోజున ఢిల్లీలోని పార్లమెంట్ ముందర జరిగిన మహా ధర్నాలో మంచిర్యాల ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు. బీమా ప్రీమియంపై జీఎస్టీని రద్దు చేయాలని, బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితి పెంపును విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. ఏజెంట్ల కమిషన్ను తగ్గించే ప్రయత్నాలను విరమించుకోవాలని, ఏజంట్ల ప్రయోజనాలకు భంగం కలిగించే బీమా సుగం పోర్టబలిటీని రద్దు చేయాలని వారు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఎల్ఐసి ఏజెంట్ల ప్రయోజనాల రక్షణ కోసం సంక్షేమ చర్యలు చేపట్టాలని డిమాండ్లపై పోరాటాన్ని ఉధృతంగా చేపట్టనున్నామని ఈ సందర్భంగా ఏఓఐ సంఘం కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు పి. రాజబాబ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బ్రాంచ్ బాధ్యులు గంగధారి తిరుపతి, కటకోజ్వల మహేష్, లక్ష్మీనారాయణ, తిరుపతయ్య, స్వామి, వేణు, అశీర్ విల్సన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల భారీ నుండి రాముని చెరువు వాకర్స్ ను కాపాడండి.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 11**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్టపైకి ఉదయం పూట, సాయంత్రం వేళల్లో వాకింగ్ కు వచ్చే వాకర్స్ కు చెరువు కట్ట పైన హద్దు అదుపు లేకుండా సంచరిస్తున్న ఊరి కుక్కల వల్ల వాకర్ సభ్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఏ వైపు నుండి ఏ కుక్క వచ్చి కారుస్తాదోనని భయాందోళనలకు గురైతున్నారు. గతంలో కూడా చెరువు కట్ట పైకి వాకింగ్ కు వచ్చిన ఒక మహిళను వెనుక భాగంలో కుక్కలు కరిచిన సందర్భాలు కూడా ఉన్నాయని, ఊర కుక్కల వలన రాముని చెరువు కట్ట పైకి వాకింగ్ కు వస్తామన్న వాకర్స్ భయపడుతున్నారని, స్థానిక కార్పొరేషన్ శానిటేషన్ అధికారులు రాముని చెరువు కట్ట పైకి ఊరు కుక్కలను రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ పక్షాన కార్పొరేషన్ అధికారులను కోరుతున్నారు.

## అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ఆధునిక శిక్షణ

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 11**
ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐ.టి.ఐ.)లతో పాటు నూతనంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఎ.టి.సి.) ద్వారా ఆధునీక సాంకేతికత కలిగిన శిక్షణ అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న ఎ.టి.సి. సెంటర్, ఐ.టి.ఐ. కళాశాలను ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ శాఖ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఉపాధి శిక్షణ సంస్థ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ సీతారామయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్ రమేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఐ.టి.ఐ. కళాశాలలతో పాటు ఆధునిక సాంకేతికత కలిగిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎ.టి.సి. సెంటర్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, నస్పూర్ మండలాల తహశిల్దార్లు రఫతుల్లా, శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ వరంగల్ పర్యటన రద్దు

**హైదరాబాద్,ఫిబ్రవరి11( వెలుతురు):**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దయింది. మంగళవారం సాయంత్రం ఆయన హైదరాబాద్ వచ్చి.. ఆ తర్వాత వరంగల్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తొలుత తెలిపాయి. వరంగల్‌లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నట్లు వెల్లడించాయి. అయితే పార్లమెంట్ సమావేశాల కారణంగా రాహుల్‌గాంధీ తన పర్యటనను తాజాగా రద్దు చేసుకున్నట్లు సమాచారం. వరంగల్ పర్యటన రద్దుతో కాంగ్రెస్ శ్రేణులు కొంత నిరుత్సాహం చెందారు.

# తెలుగు రాష్ట్రాలలో కోళ్ల పరిశ్రమకు అంతుచిక్కని వ్యాధి

- చికెన్ కు దూరం అవుతున్న చికెన్ ప్రియులు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 11**
తెలుగు రాష్ట్రాలలో కోళ్ల పరిశ్రమను అంతుచిక్కని వ్యాధి పీడిస్తుంది. గత కొన్ని వారాలుగా పెద్ద సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయి. కోళ్లు ఎందుకు చనిపోతున్నాయో తెలియక పౌల్ట్రీ ఫామ్స్ నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. వైరస్ కారణాలను ఇప్పటివరకు గుర్తించకపోవడంతో దీని తీవ్రత ఎంత ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ వైరస్ తెలంగాలలోని కోళ్ల పరిశ్రమకు వ్యాధి సోకలేదని అధికారులు చెబుతున్నారు. ముక్క ముట్టందే ముద్ద దిగడం లేదా. అయితే తస్మాత్ జాగ్రత్త అంతు చిక్కని వైరస్ తో కోళ్లు గుడ్లు తేలేస్తున్నాయి. ఇటీవల మహారాష్ట్ర,చత్తీస్గడ్ ,ఆంధ్రప్రదేశ్ ,రాష్ట్రాల్లో కోళ్లకు అంతుచిక్కని వైరస్ తగిలింది. ఫలితంగా వేలాది కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ తరుణంలో కేంద్రం అప్రమత్తమైంది కోళ్లకు సోకుతున్న అంతుచిక్కని వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రాన్ని అలెర్ట్ చేసింది..

ఈ తరుణంలో కేంద్రం తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ



అప్రమత్తమైంది. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడంతో పౌల్ట్రీ రైతులు బయో సెక్యూరిటీ జాగ్రత్త తీసుకోవాలని సూచించింది. వైరస్ సోకిన కోళ్ల తరలింపులో కనీస జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది. రాష్ట్రాలలో కోళ్ల పరిశ్రమకు అంతుచిక్కని వ్యాధి పీడిస్తుండడంతో మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మాంసం ప్రియులు బెంబేలెత్తుతున్నారు. అటు కోళ్ల వైరస్ వ్యవహారం పై, చికెన్ సెంటర్లు సైతం భారీ నష్టాలను చవిచూస్తున్నట్లు చెబుతున్నారు నిర్వాహకులు. చికెన్, కోడిగుడ్లు తినండి, ఇమ్యూనీటి పెంచుకోండి అంటూ అధికారులు అవగాహనా పెంచుతున్నవా టికి , మాంసం ప్రియుల్లో మాత్రం వైరస్ భయం పోవడం లేదు. ఆంధ్రప్రదేశ్ లో ఏర్పడిన కోళ్ల వైరస్ తో చనిపోయిన కొల్లకు వైరస్ ను గుర్తించలేదని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఒకటీ రెండు చోట్ల కోళ్ల ఫారం యాజమాన్య లోపాల వలన ఏర్పడిన వైరస్ వలన ఇబ్బంది అయింది తప్ప మిగతా అంతటా బాగానే ఉందని. తప్పుడు ప్రచారాలు, వదంతులు నమ్మవద్దని తెలుపుతున్నారు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు.. తరుచు కోళ్ల ఫారలను శానిటేషన్ చేసుకోవాలని, కొత్త వ్యక్తుల్ని ఫారం దగ్గరికి రానివ్వకూడదన్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కోళ్ల వాహనాలను చెక్ చేసిన తర్వాతనే అనుమతి ఇస్తున్నామని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11**
రాబోవు సర్పంచ్, వార్డు సభ్యులు, ఎం.పి.టి.సి., జెడ్.పి.టి.సి. స్థానిక సంస్థల ఎన్నికలలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి., దండేపల్లి మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్ లతో కలిసి స్టేజ్-1, 2 ఆర్.ఓ.లు, స్టేజ్-1 ఎ.ఆర్.ఓ., మండల పరిషత్



అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో




స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, హ్యాండ్ బుక్ నిర్వహణ, ఎన్నికల ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఈ క్రమంలో విధులు నిర్వహించే అధికారులు తమకు అందిస్తున్న శిక్షణను ఏకాగ్రత్తతో నేర్చుకోవాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి గడువు ముగిసేంత వరకు అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలో నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లాలో మంచిర్యాల, బెల్లంపల్లి డివిజన్లలో 16 మండలాలు, 2 వేల 680 వార్డులు, 306 గ్రామపంచాయతీలు, 47 క్లస్టర్లు, 129 ఎం.పి.టి.సి., 16 జెడ్.పి.టి.సి.లుగా ఎన్నికలు జరుగుతాయని, సర్పంచ్, ఎం.పి.టి.సి. స్థానాలకు గులాబి రంగు బ్యాలెట్ పేపర్, జెడ్.పి.టి.సి., వార్డు సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్ వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో భాగంగా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, జోనల్, ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్, సహాయకులు ఇతర సిబ్బందిని నియమించడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఫారాలు, కవర్లు, పోలింగ్ సామాగ్రి అవసరమైన మేరకు సమకూర్చడంతో పాటు అదనంగా అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు కేరళలల్లో పవన్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)
జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'సనాతన ధర్మ పరిరక్షణ' పర్యటనకు ముహూర్తం ఖరారైంది. ఆయన ఈ నెల 12వ తేది నుంచి కేరళ, తమిళనాడులో సనాతన ధర్మ బాట పట్టనున్నారు. మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ఆయన ఆలయాలబాట పట్టనున్నారని సమాచారం. చిరంజీవితో పోలిస్తే పవన్‌కు మాస్ పుల్లింగ్ ఎక్కువే. ఆ రెండు రాష్ట్రాల్లో నాలుగు రోజులు పాటు వివిధ దేవాలయాలను సందర్శిస్తారు. మొదట కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్తారు. అక్కడి నుంచి తమిళనాడు లోని మధుర మీనాక్షి, శ్రీపరుశరామస్వామి, అగస్త్య జీవ సమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తె సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. ఈ ధర్మ ప్రచార యాత్రలో పవన్ ఎక్కువ శాతం తమిళనాడు పైన మాత్రమే దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఆ రాష్ట్రంలోనూ పట్టు సాధించాలని సకల ప్రయత్నాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమిలో ఉన్న జనసేనను పావుగా రంగంలోకి దించుతోందా అన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే, తమిళనాడులో వచ్చే ఏడాది ఎన్నికలు జరగాల్సి ఉంది. అక్కడ దశాబ్దాలుగా ప్రజల్లో పాతుకుపోయిన డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలకు ఏ జాతీయ పార్టీ అడ్డుకట్ట వేయలేక పోతోంది. పూర్తిగా భాష, ప్రాంతీయతకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే తమిళ ప్రజలు ఇతర పార్టీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అయితే, వివిధ రాష్ట్రాల్లో రకరకాల ఎత్తుగడలతో అధికార పీఠాలపై దండయాత్ర సాగిస్తున్న బిజెపి తమిళనాడులోనూ పాగా వేయడానికి శాయశక్తులు ఒడ్డుతోంది. ప్రధానమంత్రి కూడా ఆ రాష్ట్రంలో పర్యటనలు జరపడం దీనికి ఒక నిదర్శనం. అక్కడ రానున్న ఎన్నికలలో ఎలాగైనా జండా పాతడానికి కమలదళం ఉవ్విళ్లూరుతోంది. అందులో పొరుగు రాష్ట్రమైన ఆంధ్రపదేశ్ లో తమతో కలిసి వచ్చే పార్టీలైన తెలుగుదేశం, జనసేనలను వాడుకోవడానికి భాజపా అధినాయకత్వం వ్యూహ రచన చేస్తోంది. అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ద్వారా తమిళనాడు రాష్ట్రంలో ధర్మ ప్రచారానికి 'క్లాప్' కొట్టిందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఈ తెర వెనుక రాజకీయ రహస్యం ఎలా ఉన్నా జనసేన క్యాడర్ మాత్రం పవన్ వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నారు. చిరంజీవి అభిమానులు కూడా ఇప్పుడు తోడు కానున్నారు. పాతతరం ప్రజారాజ్యం నేతలుకూడా జతకలిసే అవకాశాలు లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్ లో గత ఏడాది శాసన సభ ఎన్నికలు పూర్తయ్యే వరకూ విప్లవ నేత 'చేగువేరా' భావాలను మాత్రమే అనుసరించిన పవన్, మంత్రి అయ్యాక ఒక్కసారిగా సనాతనధర్మాన్ని ఎత్తుకోవడమే భాజపాతో అంటకాగుతున్నారనడానికి నిదర్శనంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పవన్ తమిళనాడులో సనాతన ధర్మంపై ఎలాంటి వ్యాఖ్యలు చేసినా చర్చలకు దారి తీసే అవకాశం ఉంది. గతంలో ఉదయనిధి మారన్, స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల్ని పవన్ తీవ్రంగా ఖండించారు. నటుడు ప్రకాశ్ రాజ్‌కు కౌంటర్ ఇచ్చారు. ఇప్పుడు పవన్ ఆ రాష్ట్రంలోనే ఆలయాల సందర్శనకు వెళ్ళడం గమనార్హం. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలకు పూర్తీ భిన్నమైన సిద్దాంతాలతో ఉండే బీజేపీ తమిళులకు ఎలా దగ్గరవుతుందనేది ఆసక్తికరమైన అంశం. పవన్ కల్యాణ్ పర్యటన వల్ల వచ్చే లాభం బిజెపి ఖాతాలోకి ఎలాగూ వెళుతుంది. ఢిల్లీ విజయం తరవాత ఇప్పుడు బిజెపి దక్షిణాదిపై పూర్తిగా సారించే అవకాశాలను చేపట్టింది. ఇలా ఎక్కడ ఎప్పుడు ఎలా వెళ్లాలన్న వ్యూహంలో కమలదళ నాయకులు ఉన్నారు.

## ఫార్మా రైతులతో డీసీపీ సమావేశం



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 11:**
ఫార్మా సిటీ ఏరియా రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మహేశ్వరం జోన్ డీసీపీ సునీతా రెడ్డి హామీ ఇచ్చారు,ఫార్మా రైతుల సమస్యలను పరిష్కరిస్తామని మంగళ వారం నాడు ఫార్మా రైతుల తో సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా డీసీపీ సునీతా రెడ్డి మాట్లాడుతూ కురుమెద్ద, నానక్ నగర్, తాడిపర్తి,మేడి పల్లి, నకర్త గ్రామాలకు చెందిన రైతులతో కలిసి సమావేశాన్ని డీసీపీ సునీతా రెడ్డి మాట్లాడారు, రైతులకు అవగాహన కల్పించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఈ ఫార్మా రైతుల సమావేశం ను ఇబ్రహీం పట్నం లోని డివిజన్ కార్యాలయం లో నిర్వహించారు, ఈ సమావేశంలో ఆయా గ్రామాల రైతులు, ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)
సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించి నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదేదో కొంతమందిని ఎత్తిచూపడం కాదు.. వ్యవస్థ మెరుగుపడాలి. రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు అంగీకరించలేదు. మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉండేది. ఒకట్రెండు కాదు.. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికార మిచ్చారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం. స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశిరచుకున్నాం. 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి. అప్పులు కూడా తీర్చాల్సిన అవసరముంది. వనరులవే.. అధికారులూ వాళ్లే.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలని చంద్రబాబు అన్నారు. మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 5 నిముషాలు ముందుగానే వచ్చిన చంద్రబాబు మీటింగ్‌కు మంత్రులు, కార్యదర్శులు సరైన సమయానికి రాకపోవడంతో సీఎం సీరియస్ అయ్యారు. వారి కోసం 10 నిముషాల సేపు ఐదో బ్లాక్ లో వేచి ఉన్నారు. సమావేశాలకు సైతం సమయం పాటించకపోవటంపై సీఎం అందరికీ క్లాస్ తీసుకున్నారు. ఇక నుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ వర్క్ చేస్తూనే సమయ పాలన కూడా చేయాలని మంత్రులు, అధికారులకు సూచించారు.

### గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తీసుకురావడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యిందని.. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని వివరించారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని తేల్చిచెప్పారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజన సోదరులను కోరుతున్నానని అన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# హౌసింగ్ భూముల రక్షణకు ద్విముఖ వ్యూహం

## రెండు సంస్థల నుంచి 18 ఎకరాలు స్వాధీనం

## రూ. 25 కోట్లతో ప్రహారీగోడల నిర్మాణం



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 11:** ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేసే కబ్జాదారుల ఆటలికసాగవు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, డెక్కన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ( దిల్) భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ద్విముఖ వ్యూహాన్ని అవలంభిస్తుంది. ఒకవైపు ఉన్న భూములను పరిరక్షిస్తూనే మరోవైపు గతంలో ఆక్రమణలకు గురైన భూములను తిరిగి దక్కించుకునేందుకు నడుం బిగించింది. అలాగే ఈ దిశగా ఇప్పటికే చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి.

అల్పాదాయ, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వర్గాలకు ఇళ్లు నిర్మించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హౌసింగ్ బోర్డును ఏర్పాటు చేసింది. హౌసింగ్ బోర్డు , దిల్ పరిధిలో వేల ఎకరాల భూములు ఉన్నాయి. ప్రధానంగా హైదరాబాద్ , రంగారెడ్డి, మేడ్చల్ పరిధిలోనే ఐదు వందల ఎకరాల వరకూ ఉన్నాయి.

గతంలో జాయింట్ వెంచర్ కింద వివిధ సంస్థలకు కేటాయించిన భూములను ఆయా సంస్థలు నిబంధనల మేరకు వినియోగించని భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటుంది.

గతంలో సరైన పర్యవేక్షణ, పరిరక్షణ లేక పలుచోట్ల హౌసింగ్ బోర్డు భూములు ఆక్రమణలకు గురయ్యాయి. భూముల ధరలు భారీగా పెరుగుతుండడం, కబ్జాకు గురికావడం, కోర్టులలో కేసులు ఇలా అనేక సమస్యలు, వివాదాల నేపథ్యంలో వాటిని రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భూములను ఆక్రమణల నుంచి కాపాడుకోవడానికి దాదాపు 25 కోట్ల రూపాయిలతో ప్రహారీగోడలను నిర్మిస్తుంది.

రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ హౌసింగ్ బోర్డు 20 జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్ లను చేపట్టింది. ఇందులో 14 ప్రాజెక్ట్ లు పూర్తికాగా మిగిలిన ప్రాజెక్ట్ లు కోర్టు కేసుల్లో ఉన్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూముల పరిరక్షణతోపాటు కోర్టు కేసులలో ఉన్నప్రాజెక్టుల్లో ప్రభుత్వవాదనలు బలంగా వినిపించేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. ఈ చర్యలతో వేల కోట్ల రూపాయిల విలువ చేసే 18 ఎకరాల భూములను రెండు సంస్థల నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఆర్బిట్రేషన్ అవార్డును అనుసరించి ఇందు ఈస్టన్ ప్రావిన్స్ ప్రాజెక్ట్ లిమిటెడ్, బండ్లగూడకు సంబంధించిన ఒప్పందం మేరకు అభివృద్ధి చెయ్యని మరియు ఎల్ ఐ జి గృహాలు నిర్మించనందున ఇందుకు సంబంధించిన 10.41 ఎకరాల స్థలాన్ని స్వాధీనపరచుకోవడమే కాకుండా భవిష్యత్తులో కబ్జాకు గురికాకుండా ప్రహరీగోడ నిర్మాణము చేపట్టింది. అలాగే మధుకాన్ ప్రాజెక్ట్ నుంచి 7.32 ఎకరాలను స్వాధీనం చేసుకుంది. యూనివర్సల్ డెవలపర్స్ గచ్చిబౌలి , కూకట్‌పల్లిలో ఇచ్చిన పవర్ ఆఫ్ అటార్నీని సస్పెండ్ చేయడం జరిగింది

జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్ ద్వారా హౌసింగ్ బోర్డుకు ఎంతోకాలంగా రెవెన్యూవాటా క్రింద రావాల్సిన రూ.589 కోట్లకు గాను గత ఏడాది రూ.45 కోట్లు వసూలు చేసింది.

హౌసింగ్ బోర్డు, దిల్ కు సంబంధించిన ఖాళీస్థలాలకు జియోట్యాగింగ్ చేసి విలువైన భూములను కాపాడుటకు చర్యలు తీసుకుంటుంది. అంతేగాక రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఓపెన్ ల్యాండ్స్ కోసం డిజిపిఎస్ సర్వే నిర్వహించడమేగాక భూములను జియో ట్యాగ్ చేసింది. హౌసింగ్ బోర్డుకు చెందిన 703 ఎకరాల ఖాళీ స్థలాలకు జి.పి.ఆర్.ఎస్ సర్వే నిర్వహించింది

హౌసింగ్ బోర్డుకు చెందిన 410 ఎకరాల భూములకు 18 ప్యాకేజీల కింద రూ.10కోట్ల రూపాయిల విలువైన టెండర్లు పిలిచి పనులు చేపట్టగా ఇప్పటికి కాంపౌండ్ వాల్స్ దాదాపు పూర్తయ్యే దశలో ఉన్నాయి అదేవిధంగా దిల్‌కు సంబంధించిన 943.52 ఎకరాల భూములకు 15 ప్యాకేజీల కింద రూ.10 కోట్ల అంచనాతో టెండర్లు పిలవడం జరిగింది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ కాంపౌండ్ వాల్స్ ఈ ఏడాది జూన్ నెలాఖరులోగా పూర్తి కానున్నాయి.

అంతేగాక భూముల రక్షణకు సి.సి.కెమెరాలతో పాటు, సెక్యూరిటీ గార్డుల నియామకం ద్వారా గట్టి చర్యలు తీసుకుంటుంది. రానున్న కాలంలో సిసిటీవీలను కూడా శాటిలైట్ మానిటరింగ్ సిస్టమ్‌తో అనుసంధానించడానికి తద్వారా పర్యవేక్షించడానికి ప్రతిపాదించడమైనది.

హౌసింగ్ బోర్డు ఖాళీ స్థలాల ప్రహరీగోడల నిర్మాణానికి 25 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటివరకు 28,499 రన్నింగ్ మీటర్ల ప్రహరీ నిర్మాణము వివిధ దశలలో ఉన్నది.

## భూముల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు

- **రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచాం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హౌసింగ్ బోర్డు ఆధీనంలోని భూములను చట్టవిరుద్దంగా ఆక్రమించిన వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వానికి సంబంధించిన గజం స్థలం కూడా ఆక్రమణకు గురికాకుండా తమ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుంది. హౌసింగ్ బోర్డ్ , దిల్ ఆధీనంలో వేల కోట్ల రూపాయిల విలువచేసే భూములు ఉన్నాయి. ఈ భూముల పరిరక్షణకు తమ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. హౌసింగ్ బోర్డు భూములను జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్ కింద గతంలోని ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలకు అప్పగించడం జరిగింది. కానీ నిబంధనల ప్రకారం వినియోగించని భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటున్నాము.






















## రైతుల కోసం ఎంతటి పోరాటాలైనా సిద్ధం

### - మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు

**సిద్ధిపేట,ఫిబ్రవరి11(వెలుతురు):**



రైతుల కోసం ఎంతటి పోరాటాలు చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కోసం తాము నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించారు. కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖిలో చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధరలేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సన్‌ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్‌రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలని అన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కేసీఆర్ దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్‌రావు గుర్తు చేశారు.

## మాస్టర్‌ప్లాన్‌ను రైతులకనుగుణంగా మార్చాలి

### - మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి11(వెలుతురు):**

హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌ను పునఃసమీక్షించి రైతులకు అనుగుణంగా జోన్లను నిర్ణయించాలని మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు గండిమైసమ్మ చౌరస్తాలోని బీజేపీ కార్యాలయంలో మండల బీజేపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. 11 సంవత్సరాలుగా జోన్ మార్పులకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, భువనగిరి జిల్లాల్లోని 70 మండలాలు, 24 మున్సిపాలిటీలు, 8 మున్సిపల్ కార్పొరేషన్లు, దాదాపు 7 వందల గ్రామాలున్నాయన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. మాస్టర్‌ప్లాన్‌లో భూములను పలు రకాలైన జోన్లుగా విభజించారన్నారు. దీని కారణంగా రైతులు తమ భూముల్లో సొంత ఇళ్లు కూడా నిర్మించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఈ గ్రోత్ కారిడార్‌లో భూమి ఉన్నా కుటుంబం గడవని దయనీయ పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రైతులకు తమ భూమి తమకు ఉపయోగపడే విధంగా మార్పులు చేయాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న ఈ ప్లాన్ తక్షణమే మార్చాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా బీజేపీ కార్యదర్శి దుండిగల్ విఘ్నే శ్వర్, మండల మాజీ అధ్యక్షుడు గోనే మల్లారెడ్డిలు ఉన్నారు.

## కులగణనలో పాల్గొని వారు బీసీలపై ప్రేమనా..?

## ముందు కులగణనలో పాల్గొనండి

- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు పత్రాలను పంపిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్,ఫిబ్రవరి11(వెలుతురు):**



బీసీలపై ప్రేమ కురిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముందుగా కులగణనలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా కులగణన దరఖాస్తులను వారికి పంపారు. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముందు మీరు కులగణనలో పాల్గొని.. అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా.. చేతగకపోతే నోరు మూసుకుని కూర్చోవాలన్నారు. కులగణనపై బీజేపీ కుట్ర చేస్తోందని.. సూచనలు, సలహాలు ఇస్తే తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని.. మైనార్టీలు ఎప్పటి నుంచో బీసీల్లో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ముంటే కేంద్రంతో దేశ వ్యాప్తంగా కుల సర్వే చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే.. బీసీ సమాజం బాధపడిందని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట కవిత లిక్కర్ నినాదం అయి పోయిందని, ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకున్నారని అన్నారు. కవితకు అప్పుడప్పుడు జాగృతి గుర్తుకు వస్తుందని, ఏమీ లేకపోతే బతుకమ్మ నినాదం ఎత్తుకుంటారని, ఆమె ఒక ఆడబిడ్డ.. ఆమెను విమర్శించాలని తమకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

- మినీ బస్సును ఢీకొట్టిన సిమెంట్ ట్రక్కు.... ఏడుగురు మృతి

**హైదరాబాద్,ఫిబ్రవరి11( వెలుతురు ):**

హైదరాబాద్ నుంచి కుంభమేళాకు వెళ్లి వస్తున్న మినీ బస్సు సిమెంట్ ట్రక్కు ను ఢీకొట్టిన సంఘటనలో ఏడుగురు మృతి చెందారు.. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లో జరిగింది. మృతులు నాచారంలోని కార్తికేయ నగర్, రాఘవేంద్రనగర్ వాసులుగా తెలుస్తోంది. మృతులు నవీన్, బాలకృష్ణ, సంతోష్, శశికాంత్, రవి, ఆనంద్, మల్లారెడ్డిలుగా గుర్తించారు. మొత్తం మూడు బస్సుల్లో కుంభమేళాకు యాత్రికులు వెళ్లారు. ప్రమాదానికి గురైన బస్సు నెం. ఏపీ29 డబ్ల్యూ 1525గా గుర్తించారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో మొత్తం 14మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ఘటన స్థలానికి జబల్‌పూర్ ఎస్పీ, కలెక్టర్ చేరుకున్నారు.

## అసెంబ్లీకి రావాలంటే జంకుతున్న జగన్

- ఇంటి దగ్గర ఉంచి ప్రశ్నించడం సిగ్గుచేటు
  - అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**అమరావతి,ఫిబ్రవరి11(వెలుతురు):**



వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏపీ అసెంబ్లీ అంటే భయమని అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రతిపక్ష నాయకుడు హోదా ఇస్తేనే వస్తానని జగన్ అంటున్నారన్నారు. మంగళవారం జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడారు. 22, 23 తేదీల్లో ఈ నెలలో శాసన సభ్యులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22వ తేదీన ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్, 23వ తేదీన మాజీ ఉపరాష్ట్రపతి ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఓరియంటేషన్ ఏర్పాటు చేసినందుకు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, సీఎం చంద్రబాబులకు దన్యవాదాలు తెలిపారు. అటెండెన్స్ విషయంలో విప్‌లు పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలని నిర్ణయించామన్నారు. ప్రతిపక్ష నాయకుడు ప్రతిపక్షంలోకి రాలేకపోయారని చెప్పారు. అసెంబ్లీకి కూడా జగన్ రాలేదని చెప్పారు. అందుకే ప్రతిపక్ష, అధికార పార్టీ బాధ్యతలు రెండు విజయవంతంగా తామే నిర్వహిస్తామన్నారు. ఇంటిదగ్గర ఉండే ప్రశ్నలు వేస్తానని జగన్ అంటున్నారని...ఇలాంటి విధానం గతంలో ఎన్నడూ లేదని చెప్పారు. సభకు వస్తే సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడికి ఇంగితం లేదని విమర్శించారు. గతంలో జగన్ టీడీపీ నుంచి ఒకరిద్దరిని వైసీపీలోకి తీసుకుంటే ప్రతిపక్ష హోదా పోతుందని అనలేదా అని నిలదీశారు. ఆయనకు ప్రజలే బుద్ధి చెప్పారని. సభకు రాని జగన్‌కు ప్రజలపై బాధ్యత లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు తమ ప్రశ్నలు 14వ తేదీలోగా పంపాలని కోరారు. శాసనసభకు రాకుండా ప్రజల సొమ్మును జీతాలుగా ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. జగన్, వైసీపీ నేతలకు ఆత్మాభిమానం లేదని విమర్శించారు. గౌరవ సభ మరింత గౌరవం పెంచేలా సభను నడిపిస్తామని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాల అమల్లో అధికారులకు సూచనలు

- ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాల్లో గ్రౌండింగ్ సమావేశాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి11( వెలుతురు):**




తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారుల కు కీలక సూచనలు చేస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలు దిశగా కసరత్తు కొనసాగు తోంది. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో తాజాగా అధికారులకు కీలక సూచనలు అందాయి. ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారు. ఇక, ఈ గ్రామాల్లో ఇళ్ల గ్రౌండింగ్ కోసం ఏర్పాటు ప్రారంభించారు. ముందుగా ఆ గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రీ గ్రౌండింగ్ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కోసం ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాల నిర్వహణ దిశగా కసరత్తు చేస్తోంది. ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం లో అనుసరిం చనాల్సిన విధానాలు.. నిర్మాణ సామాగ్రి.. ఎలా నిర్మాణం చేపట్టాలనే వాటితో పాటుగా వారి సందే హాలకు పరిష్కారం చూపేలా ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే లబ్ధి దారులకు పథకం అమలుకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేసింది. అందులో భాగంగా ఇందిరమ్మ యాప్ సర్వే సమయంలో సొంత స్థలం చూపిన ప్రాంతంలో లబ్ధిదారుడే ముగ్గు పోసుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుడు మరోచోట ఇల్లు కట్టుకుంటానంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ లబ్ధిదారుల కోసం తమ స్థలంలో లబ్ధిదారుడు ముగ్గు పోసుకొని సిద్ధమైన తరువాత సమాచారం ఇస్తే గ్రామ కార్యదర్శి అక్కడకు వచ్చి వారిని ఫొటోలు తీసుకొని ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తారు. నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేసి ఇస్తారు. అదే విధంగా ప్రతీ లబ్ధిదారుడు కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. పునా ది పూర్తయిన తర్వాతే మొదటి విడతలో రూ.లక్షను లబ్ధిదారుడి ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. ప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అందించాలని నిర్ణయించగా, దీనికి సంబంధించి కూపన్లను తహసీల్దార్ లేదా ఆర్డీవో ద్వారా అందించాలని స్పష్టం చేసారు. నియోజకవర్గాల వారీగా ప్రభుత్వం మొదటి విడతలో 71,482 ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించింది. కాగా, ఇందులో 21 నియోజకవర్గాల్లో 1000కి పైగా ఇళ్లను ఇవ్వనుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,528 ఇళ్లు , మంథని 1,952, బోథ్ 1,538, పరకాల 1,501 ఇళ్ల పంపిణీకి నిర్ణయించారు. ఆ తరువాత వరుసగా హుస్నాబాద్, సిర్పూర్, దుబ్బాక, పరిగి, బెల్లంపల్లి, జహీరాబాద్ వంటి నియోజకవర్గాల ల్లో ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించారు. మిగిలిన నియోజకవర్గాల్లో వెయ్యి వరకు ఇళ్లను ఇచ్చేందుకు ఎంపిక చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై కసరత్తు కొనసాగుతున్న వేళ పథకాల అమలు విషయంలో కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి.

## పవన్ కల్యాణ్ పనితీరుతో అధికారుల్లో ఆశ్చర్యం

- కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి
- జగన్ 2.0పై మాట్లాడటం దండగ
- జనసేన నేత సామినేని ఉదయభాను

**అమరావతి,ఫిబ్రవరి11( వెలుతురు):**



జగన్ 2.0పై మాట్లాడటం ఒట్టి దండగ అని జనసేన నేత సామినేని ఉదయభాను మాట్లాడారు. జగన్ 2.0 వ్యాఖ్యలపై తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల16న జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం జరుగుతుందని తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే జనసేన విస్తృత స్థాయి సమావేశానికి అన్ని ప్రాంతాల నుంచి కార్యకర్తలు వస్తారని చెప్పుకొచ్చారు. ఈ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం జనసేన నేతలు సామినేని ఉదయభాను, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, అక్కల గాంధీ ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి ఈనెల 16వ తేదీన సమావేశంలో పాల్గొంటారన్నారు. నాగబాబు, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌లు ఈ సమావేశానికి అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ప్లీనరీ సమావేశంలో తీసుకునే నిర్ణయాలను తరువాత తాము ఆచరిస్తామన్నారు. ఈ సంసదర్భంగా సామినేని ఉదయభాను మీడియాతో మాట్లాడారు. పంచాయతీ రాజ్ శాఖ పని తీరు ద్వారా దేశంలోనే ఏపీకి గుర్తింపు తెచ్చిన ఘనత పవన్ కల్యాణ్‌దని తెలిపారు. చంద్రబాబు సహకారంతో గతంలో ఎవరూ చేయని విధంగా పనులు చేసి చూపారని అన్నారు. సర్పంచ్‌లకు నిధులు ఇచ్చి వారికి ఒక గౌరవం తెచ్చారన్నారు. గత జగన్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలను పట్టించుకోలేదని చెప్పారు. ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టి వారం వారం నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. నేడు సర్పంచ్‌లు అందరూ పవన్ పని తీరుకు అభినందనలు చెబుతున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్ సారథ్యంలో జనసేనను ప్రజలకు మరింత చేరువ చేస్తామని అన్నారు. చాలామంది వైసీపీ నాయకులు జనసేనలోకి చేరేందుకు వస్తున్నారని తెలిపారు. తనకు ఉన్న అనుభవం, పరిచయాల ద్వారా పార్టీని బలోపేతం చేస్తామన్నారు. తన మీద పవన్ కల్యాణ్ పెట్టిన నమ్మకం నిలబెట్టేలా పని చేస్తానని చెప్పారు. కూటమి పార్టీల నేతల మధ్య ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఇద్దరు కలిసి రాష్ట్రం కోసం పని చేస్తున్నారన్నారు. కార్యకర్తల మధ్య అక్కడక్కడ అభిప్రాయ బేధాలు ఉంటే సరి చేస్తామని తెలిపారు. వైసీపీ నుంచి చాలామంది జనసేనలోకి వస్తాం అంటున్నారని చెప్పారు. ఆయా నియోజకవర్గ నాయకులతో మాట్లాడి చేరికపై నిర్ణయం తీసుకుంటామన్నారు. పవన్ కల్యాణ్ చాలా కీలకమైన శాఖలకు మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు, అనుమతులు రావాల్సిన అంశాలు ఉంటాయన్నారు. అటువంటి కారణాల వల్ల కీలక ఫైల్స్ కొంత ఆలస్యం కావడం సహజమని చెప్పుకొచ్చారు. పవన్ పని తీరును చూసి అధికారులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఆనాడు ప్రజారాజ్యం కోసం పని చేసిన వారు చాలామంది జనసేనలోకి వచ్చారని గుర్తుచేశారు. చిరంజీవి ఒక వేడుకలో మాట్లాడిన మాటలను వక్రీకరణ చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఒకే ఆలోచనతో ప్రజలకు మంచి చేయాలని ముందుకు సాగుతున్నారన్నారు. కిరణ్ రాయల్ వ్యవహారంపై తమ పార్టీ పరంగా విచారణ జరుగుతుందన్నారు. ఆయనపై వచ్చిన అభియోగాలపై విచారణలో వాస్తవాలు తెలుస్తాయని చెప్పారు. తనకు తెలిసి కిరణ్ రాయల్‌పై కుట్రతోనే ఈ అభియోగాలు మోపారన్నారు. త్వరలోనే అన్ని విషయాలు ప్రజలకు తెలుస్తాయని సామినేని ఉదయభాను పేర్కొన్నారు.

## ఆఫీసుల్లో ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలి

- పనుల్లో పారదర్శకత పాటించండి.. ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదు
- అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు సీరియస్

**అమరావతి,ఫిబ్రవరి11( వెలుతురు):**




ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైళ్లు ఎక్కడికక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకు ఉంచుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని, మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈవో దినేష్ కుమార్ వివరణ ఇచ్చారు. కాగా గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. యాక్ట్ 1/70 మార్పే ఆలోచన ప్రభుత్వానికి లేదని, 1/70 యాక్ట్‌ను పరిరక్షిస్తామని, ఆదివాసి చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజనులు ఆందోళన చెందవద్దని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు విషప్రచారం చేస్తూ.. అసత్యాలు చెప్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. 5 ఏళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జగన్ గిరిజనుల జీవితాలతో ఆడుకున్నారని, అటవీ ప్రాంతాలను గంజాయికి అడ్డాగా మార్చిన వైఎస్సార్‌సీపీ నేతలు గిరిజనుల ఉపాధికి గండి కొట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చటంతో పాటు గిరిజనులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

# పిచ్చెకించిన ఎన్టీఆర్




## వీడీకి వాయిస్ ఓవర్‌తో ప్రాణం

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది విజయ్‌కు 12వ చిత్రం. వీడీ12 అనే వర్కింగ్ టైటిల్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ రివీల్ చేసేందుకు మేకర్స్ డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. చిత్ర నిర్మాణ సంస్థతో పాటు, హీరో విజయ్ దేవరకొండ ఈ సినిమా టైటిల్, టీజర్‌ను విడుదల చేసే సమాచారాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఫిబ్రవరి 12వ తేదీన ఈ చిత్ర టైటిల్, టీజర్ విడుదల కానుంది. అయితే ఈ టీజర్‌కు తమిళ్‌లో సూర్య, హిందీలో రణ్‌బీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందిస్తుండగా.. తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అందిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం నాడే ఈ వాయిస్ ఓవర్ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలోనే హీరో విజయ్ దేవకొండ 'ఎక్స్' వేదిక ద్వారా ఆసక్తికరమైన పోస్టు షేర్ చేశాడు. "నిన్న చాలాసేపు ఎన్టీఆర్ అన్నతోనే ఉన్నా. వ్యక్తిగత జీవితం, సినిమా తదితర అంశాల గురించి మాట్లాడుకున్నాం. నా టీజర్ కు వాయిస్ ఇచ్చి ప్రాణం పోశాడు. టీజర్ బయటకు ఎప్పుడొస్తుందా అని నేను ఉత్కంఠతో ఎదురుచూస్తున్న. తారక్ అన్న మ్యాడ్‌నెస్‌ని మా ప్రపంచానికి అందించినందుకు థ్యాంక్స్."అంటూ రాసుకొచ్చాడు. దీంతో దేవరకొండ అభిమానులతో పాటు తారక్ అభిమానులు కూడా మురిసిపోతూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సినిమాలో విజయ్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్‌గా చూడనున్నారని ఇటీవల నిర్మాత ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

## విజయ్‌తో మరోసారి నటించనున్న శృతిహాసన్

అగ్రహీరో విజయ్ నటిస్తున్న 69వ చిత్రంలో హీరోయిన్ శృతిహాసన్ ఓ ముఖ్య పాత్ర పోషించనున్నట్టు ప్రచారం జరుగుతుంది. గతంలో విజయ్ సరసన 'పులి' సినిమాలో శృతి హీరోయిన్‌గా నటించారు. సుదీర్ఘకాలం తర్వాత వీరిద్దరూ మళ్ళీ కలిసి నటించబోతున్నారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ' సినిమాలో శృతి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ థాయ్‌లాండ్‌లో జరుగుతుంది. రజనీకాంత్, శృతిహాసన్ ఇటీవలే థాయ్ నుంచి చెన్నై తిరిగి వచ్చారు. అదే సమయంలో విజయ్ 69వ చిత్రం 'జన నాయగన్' షూటింగ్ నగర శివారు ప్రాంతమైన పనైయూరులో జరుగుతుంది. ఈ షూటింగ్‌లో శృతిహాసన్ పాల్గొన్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. హెచ్.వినోద్ దర్శకత్వం వహించే ఈ చిత్రంలో బాబీ డియోల్, మమితా బైజు, గౌతం వాసుదేవ మేనన్, ప్రకాష్ రాజ్, వరలక్ష్మి, డీజే అరుణాచలం తదితరులు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్ పతాకంపై రూపొందే ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన హీరో విజయ్ నటించే చివరి చిత్రం ఇదేనంటూ ప్రచారం సాగుతున్న విషయం తెల్సిందే.






## కావాల్సినంత క్రేజ్ ఉన్న బ్యూటీకి ఛాన్సులు లేకపోవడమా?

కోలీవుడ్ వారు ఎప్పటికప్పుడు కొత్త హీరోయిన్స్ ను పరిచయం చేయడానికి ఆసక్తిని చూపుతుంటారు. అందువలన అక్కడ హీరోయిన్స్ మధ్య గట్టి పోటీ ఉంటుంది. హీరోయిన్ నచ్చితే చాలు అక్కడి వారు అభిమానం చూపించే విధానం నెక్స్ట్ లెవెల్లో ఉంటుంది. అలా అక్కడివారితో మంచి మార్కులు వేయించుకున్న కథానాయికగా 'ఇవాన' కనిపిస్తుంది. టీనేజ్ లోనే మలయాళ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఇవాన, ఆ తరువాత హీరోయిన్ గా యూత్ హృదయాల్లోకి అడుగుపెట్టింది. 'ఇవాన అందంలో ఏదో ఆకర్షణ ఉంది... ఆమె నవ్వులో సమ్మోహితులను చేసే ఏదో మంత్రం ఉంది' అంటూ అక్కడి పత్రికలు ఆమెను గురించి రాశాయి. ఆమె విశాలమైన కళ్ళు ఎటు తిప్పుతూ ఉంటే కుర్రాళ్లంతా అటు తిరిగిపోయారు. ఆమె అభిమానుల జాబితాలో పాలోమంటూ చేరిపోయారు. ఇక 'లవ్ టుడే' సినిమాతో ఆమె క్రేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ప్రేమకథలకు ఆమె కేరాఫ్ అడ్రెస్ గా మారిపోవడం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ ఆ తరువాత చేసిన సినిమాలు ఆ స్థాయిలో ఆడలేదు. 'లవ్ టుడే' సినిమా తెలుగులో కూడా మంచి వసూళ్లను రాబట్టడంతో, టాలీవుడ్ దృష్టి ఈ బ్యూటీ పై పడింది. ఆశిష్ రెడ్డి హీరోగా ఆమె 'సెల్ఫిష్' సినిమాతో పరిచయం కావలసి ఉంది. కానీ ఆ తరువాత ఆ సినిమా సంగతి ఏమైందో తెలియదు. సాధారణంగా తమిళంలో ఒక కొత్త హీరోయిన్ వచ్చిందంటే, తెలుగులోను వాళ్లకి వెంటనే అవకాశాలు వస్తూ ఉంటాయి. మరి ఇవాన ఎందుకని ఇక్కడి వరకూ రాలేకపోతుందా అనేది ఇక్కడి అభిమానులను వేధిస్తున్న పెద్ద ప్రశ్న.

## సూర్యతో నటించడం గర్వంగా ఉంది – పూజా హెగ్డె



హీరో సూర్య నటించే 69వ చిత్రంలో తాను కూడా భాగస్వామి కావడం గర్వంగా ఉందని ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అన్నారు. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న 'రెట్రో' మూవీ చిత్రీకరణ పూర్తి చేసి మే ఒకటో తేదీన రిలీజ్ చేయనున్నారు. ఇందులో తనకు దక్కిన అవకాశంపై పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ఇప్పటివరకు నేను నటించిన చిత్రాలన్నీ నన్ను గర్వపడేలా చేశాయి. కానీ, 'రెట్రో' మాత్రం నేను గర్వించే చిత్రంగా ఉంటుంది. ఇందులోని ప్రతి సన్నివేశం నాకు చాలా ఇష్టం. షూటింగు సమయంలో పొందిన అనుభూతి ఎన్నటికీ మరిచిపోలేనిది. సినిమా ఇంకా చూడకుండానే గట్టి నమ్మకంతో చెబుతున్నాను. ప్రస్తుతం 'రెట్రో' మూవీ ఎడిటింగ్ జరుగతోంది. త్వరలోనే మేకర్స్ ఆడియో, ట్రైలర్ రిలీజ్ తేదీలు వెల్లడిస్తారు' అని వివరించారు. ప్రస్తుతం తమిళంలో విజయ్ తో 'జన నాయగన్', 'కాంచన 4' చిత్రాలతో బిజీ గా ఉన్నారు.



## ఆ హీరో కోసం భారీ సినిమాను రిజక్ట్ చేసిన అనన్యపాండే


బాలీవుడ్ బ్యూటీ " అనన్య పాండే " గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ బాలీవుడ్ నటుడు చుంకి పాండే కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ బ్యూటీ.. 'స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ 2' ఫిల్మ్‌తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈమె.. తెలుగులో కూడా ఒక సినిమాలో నటించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అయినప్పటికీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దాంతో తెలుగులో మళ్లీ మరో సినిమాకు ఓకే చెప్పలేదు. రీసెంట్ గానే లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని చుంకీ పాండే చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో అనన్య పాండేకి సంబంధించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు హీరోయిన్స్. ఇక పలువురు హీరోయిన్లు అయితే కొంతమంది స్టార్ హీరోలు, దర్శకుల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు. కానీ కొన్ని సార్లు డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. ఇప్పుడు అనన్య పాండే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో మంచి పేరుంది. ఇంతియాజ్ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఆమె బిజీగా ఉండటంతో డేట్స్ అడ్జెస్ట్ కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట.

## హీరో కోసం కోట్ల ఆస్తిని రాసిచ్చింది..



హీరో అభిమాని ఏకంగా కొన్ని కోట్ల విలువైన తన ఆస్తిని స్టార్ హీరో పేరు మీద రాసిచ్చి చనిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. సదురు హీరో చలించిపోయాడు. ఇంతకు ఏం జరిగిందంటే.. ముంబైకు చెందిన నిషా పాటిల్ కు నటుడు సంజయ్ దత్ అంటే పిచ్చి అభిమానం. చిన్నప్పటి నుంచి ఆయన్ను ఆరాధిస్తూ పెరిగింది. నామ్ నుంచి ఖల్ నాయక్ దాకా, సంజు నుంచి కెజిఎఫ్ 2 దాకా ప్రతి చిత్రాన్ని కొన్ని వందల సార్లు చూసింది. లెక్కలేనంత డబ్బు టికెట్లకే పెట్టింది. అయితే ఇటీవల నిషా పాటిల్ కన్నుమూసింది. ఆమె వయసు 62 సంవత్సరాలు. కన్నుమూసే నాటికి సుమారు 72 కోట్ల రూపాయల ఆస్తి నిషా పేరిట ఉంది. కాగా, అదంతా సంజయ్ దత్‌కు రాసేసి వెళ్లిపోవడం కుటుంబ సభ్యులను షాక్ కు గురి చేసింది. తన చివరి రోజులను ముందే గుర్తించిన నిషా పాటిల్ ఆస్తి డాక్యుమెంట్లను 2018లోనే లీగల్ గా రాయించి, బ్యాంకు అకౌంట్లలో ఉన్న డబ్బుని సంజయ్ దత్ కి అందజేయాలని లెటర్లు రాసి పక్కాగా బదలాయింపు చేసింది. ఇదంతా ఇంటికి దస్తావేజులు వచ్చాక కానీ.. సంజు బాబాకు మేటర్ అర్థం కాలేదు. అసలు పరిచయమే లేని ఒక అపరిచితురాలు ఆస్తి రాసివ్వడం చూసి నివ్వెరపోయాడు. విషాదం ఏంటంటే నిషా పాటిల్ ఇప్పటిదాకా సంజయ్ దత్ ని ప్రత్యక్షంగా కలవలేదు. కానీ.. తన హీరో మీద ప్రేమతో కోట్ల రూపాయలు కానుకగా ఇచ్చింది. సంజయ్ దత్ వాటిని స్వీకరించలేదు. త్వరలోనే వాళ్ళ ఫ్యామిలీకే అవి తిరిగి చెందేలా తన లీగల్ టీమ్ ని పురమాయించారు. ఇంత వీరాభిమానిని కలుసుకోలేకపోవడం కలవపరిచిందని, కనీసం కుటుంబ సభ్యులనైనా కలిసి కొంత ఊరట చెందుతానని సంజయ్ దత్ పేర్కొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ



టాలీవుడ్ కమెడియన్, 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ అస్వస్థతకు గురయ్యారు. హైబీపీతో రావడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. విష్వక్ సేన్ తాజా చిత్రం 'లైలా' ప్రీరిలీజ్ ఈవెంట్ లో పృథ్వీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ సినిమాలో 150 మేకలు ఉంటాయని.. చివరి సీన్ లో తనను జైలు నుంచి రిలీజ్ చేస్తారని, అప్పుడు లెక్కిస్తే 11 మేకలు ఉన్నాయని ఆయన కామెంట్ చేశారు. గతంలో వైసీపీకి 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. 2024 ఎన్నికల్లో ఆ సంఖ్య 11కి పడిపోయింది. దీంతో, పృథ్వీ వైసీపీని కామెంట్ చేశారంటూ ఆ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'బాయ్ కాట్ లైలా' అంటూ సోషల్ మీడియాలో హ్యాష్ ట్యాగ్ ను ట్రెండ్ చేశారు. దీంతో, విష్వక్ సేన్ వివరణ ఇవ్వడమే కాకుండా, క్షమాపణ చెప్పారు. ఈ సినిమాలో పృథ్వీ ఒక నటుడు మాత్రమేనని, ఆయన మాటలు పట్టించుకోవద్దని కోరారు.

# కుంభమేళాకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేక రైళ్లు



**హైదరాబాద్,ఫిబ్రవరి11(వెలుతురు):**
ప్రయాణికులకు సౌకర్యార్థం కుంభమేళా జరిగే ప్రదేశాలకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేకరైళ్లు నడిపామని అధికారులు ప్రకటించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆయా రైళ్లలో సుమారు 1.30లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్న గయా, దానాపూర్, పాట్నా, ఆజంఘడ్, ప్రయాగరాజ్, రక్సాల్, బనారస్, గోమతినగర్(లక్నో) ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లివచ్చారని తెలిపారు. ఇవి కాకుండా ఇతర జోన్ల నుంచి మరో 39 ప్రత్యేక రైళ్లు దక్షిణ మధ్యరైల్వే జోన్ మీదుగా వెళ్లాయని పేర్కొన్నారు. కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేకరైళ్లన్నీ 149శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వెల్లడించారు. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవకుండా లక్నో, ప్రయాగరాజ్, న్యూఢిల్లీ డివిజన్ కార్యాలయాల నుంచి సీనియర్ రైల్వే ఉన్నతాధికారులు యాత్రికుల రద్దీని పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాగా, ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్‌జామ్ అవుతోందని, రైళ్లు ఎక్కడివక్కడ ఆగిపోయాయని సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం సరికాదని సీపీఆర్ఓ తెలిపారు. కుంభమేళాకు ప్రయాణికులు సజావుగా వెళ్లి వస్తున్నారని పేర్కొన్నారు.

# 16 నుంచి 19 వరకు పెద్దగట్టు జాతర

- 65వ జాతీయ రహదారిలో వెళ్లే వాహనాల దారి మళ్లింపు



**హైదరాబాద్ , ఫిబ్రవరి11(వెలుతురు):**
సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం పెద్దగట్టు జాతర ఈనెల 16 నుంచి 19 వరకు జరగనుంది. యాదవుల కులదైవం పెద్దగట్టు లింగమంతులస్వామి ఇక్కడ పూజలందుకోనున్నాడు. జాతరకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జాతర ఏర్పాట్ల కోసం ఇటీవల రూ.5 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటుగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు వస్తుంటారు. ఈ ఏడాది 10-15 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారని అంచనా. జాతర నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై ప్రయాణించేవారికి ట్రాఫిక్ అలర్ట్ జారీ చేశారు. 65వ జాతీయ రహదారిపై వాహనాల దారి మళ్లింపు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈనెల 16న తెల్లవారుజాము నుంచి దారి మళ్లింపు, ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని చెప్పారు. వాహనదారులు సహకరించాలని కోరారు.

# వేసవికి ముందే భానుడి భగభగలు

- పలు ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,ఫిబ్రవరి11(వెలుతురు):**
వేసవి ప్రారంభానికి ముందే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉదయం 8 గంటల నుంచే భానుడు దంచి భగభగమంటున్నాడు. మధ్యాహ్నం సమయాల్లో అయితే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చాలా ప్రాంతాల్లో 35 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కాగా, రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటుగా.. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే మూడు నుండి 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌కు, ఇతర జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో తీవ్రమైన వేడి ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేయటం ఖాయమని అంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-4 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ -హైదరాబాద్) అంచనా వేసింది. సోమవారం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయని చెప్పింది. ఇంకా ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 38 డిగ్రీల నుండి 40 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. హైదరాబాద్ నగరంలో 36 డిగ్రీల సెల్సియస్ నుండి 38 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని అంటున్నారు. ఫిబ్రవరి 19 లేదా 20 వరకు కనీసం 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్టోగ్రతలు ఉంటాయన్నారు. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని వెల్లడించారు. కాగా, ఫిబ్రవరిలోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే ఇక రాబోయే రోజుల్లో పరిస్థితి దారుణంగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



# జనసేన ఓవర్ కాన్ఫిడెన్స్..




**తిరుపతి, ఫిబ్రవరి 11,వెలుతురు:**
జనసేన నేత నాగబాబు ఇటీవల చిత్తూరు జిల్లాలో చేసిన వ్యాఖ్యలను ఉదహరిస్తూ గతంలో ఉన్న వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా తమదే పదేళ్లు కాదు.. ముప్ఫయి ఏళ్లు పవర్ మనదేనని అనుకుంటారు. అలా అనుకోవడం వారి తప్పు కాదు. ఒక ఎన్నికల్లో గెలుపు చూసి మళ్లీ.. మళ్లీ గెలుపు తమదేనని భ్రమిస్తుంటారు. అది ఏ రాజకీయ పార్టీ నేతలకైనా ఉన్న ఒకే ఒక అవలక్షణం. కానీ ప్రజలు మార్పు కోరుకుంటే ఐదేళ్లు ముగిసిన తర్వాత తిరిగి ఓటమిని మూట కట్టుకోవడం సహజ పరిణామమే. ఎందుకంటే సహజంగా ప్రభుత్వంపై ఉండే వ్యతిరేకతతో పాటు అనేక అంశాలు గెలుపోటములపై ప్రభావం చూపుతాయి. విశ్వాసం ఉండవచ్చు కానీ అతి విశ్వాసం ఏ రాజకీయ పార్టీలో ఉండకూడదు. ప్రజల వద్ద ఒళ్లు దగ్గర పెట్టుకుని వ్యవహరించాలి. జాగ్రత్తగా మాట్లాడాలి. వారి మనోభావాలకు అనుగుణంగా వ్యవహరించాలి.కానీ ఐదేళ్లు తిరగకముందే పార్టీని 2019 ఎన్నికల్లో ప్రతిపక్షానికి పరిమితం చేశారు. ఇక 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్ కూడా అధికారంతో కొంత విర్రవీగారు. మరో ముప్ఫయి ఏళ్లు తనదేనని అధికారం అని జగన్ కలలు కన్నారు. కానీ మొన్నటి ఎన్నికల్లో ఏమైంది. బలమైన నేతలు కూడా ఓటమి పాలయ్యారు. సంక్షేమ పథకాలు పనిచేయలేదు. జనం అభివృద్ధివైపు చూశారు. టీడీపీ నుంచి అనేక మంది నేతలు బయటకు వెళ్లారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వన్ సైడ్ విజయం సాధించింది. దీంతో ఇక తమకు తిరుగులేదని ఫ్యాన్ పార్టీ నేతలు విర్రవీగిన విషయాన్ని ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు. 2019 ఎన్నికల తర్వాత జనసేన నుంచి పేరున్న నేతలు పార్టీని వీడి వెళ్లారు. చివరకు పార్టీలో పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ మాత్రమే మిగులుతారేమోనన్న భయం ఆ పార్టీ క్యాడర్ లో కలిగింది. కానీ అనూహ్యంగా 2014 ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించింది. ఇప్పుడు అదే పరిస్థితి వైసీపీకి వచ్చింది. వైసీపీ నుంచి అనేక మంది నేతలు వెళ్లిపోతున్నారు. జగన్ ను కాదని బయటకు వెళ్లి అధికార పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. కానీ ఈ పరిస్థితి ఎల్లకాలం ఉంటుందని అనుకోలేమని నాగబాబు తెలుసుకోవాల్సి ఉంటుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. కేవలం మూడు పార్టీలు కలసినంత మాత్రాన గెలుపు గ్యారంటీ అని చెప్పలేం. మరో వైపు ఎవరికీ భయపడమని చెప్పడం పై కూడా నెట్టింట సెటైర్లు వినిపిస్తున్నాయి. వైఎస్ కు భయపడే పెద్దన్నయ్య కాంగ్రెస్ లో ప్రజారాజ్యాన్నివిలీనం చేశారని, జగన్ కు భయపడే తమ్ముడు టీడీపీతో జత కట్టాడని, ఒంటరిగా పోటీ చేసి ధైర్యం నిరూపించుకోవాలని సవాళ్లు విసురుతున్నారు. ఎందుకంటే మొన్నటి ఎన్నికల్లో అధికారంలో లేరు కాబట్టి క్యాడర్ నుంచి లీడర్ల వరకూ అందరూ అధికారం తమకు వస్తే పదవులు వస్తాయని భ్రమించారు. తమ దశతిరుగుతుందని నమ్మారు. కానీ అందరికీ ఏ పార్టీ అవకాశం ఇవ్వలేదు. దీంతో అసంతృప్తి పెరుగుతుంది. 2024 ఎన్నికల తరహాలో మూడు పార్టీల క్యాడర్ కలసి పనిచేస్తుందన్న గ్యారంటీ లేదు. జగన్ పార్టీకి నలభై శాతం ఓట్లు వచ్చిన సంగతిని ఎవరూ విస్మరించకూడదు. ఒంటరిగా పోటీ చేసి ఆ స్థాయిలో ఓటింగ్ శాతం తెచ్చుకోవడం అంటే ఆషామాషీ కాదు. ఈ విషయం రాజకీయాలు తెలిసిన వారికి ఎవరైనా అర్థమవుతుంది. అందుకని అధికారం ఉంది కదా? అని బీరాలు పోతే చివరకు నష్టం జరిగేది మనకేనని నాగబాబు గుర్తిస్తే మంచిదని సోషల్ మీడియాలో సెటైర్లు వినపడుతున్నాయి. అలాగే ఒక సామాజికవర్గాన్ని ఎవరైనా కించపరిస్తే వారంతా ఏకమవ్వడం గ్యారంటీ అన్న వ్యాఖ్యలు కూడా కనిపిస్తున్నాయి.

# ఇక జగన్ 2.0



**విజయవాడ, ఫిబ్రవరి 11 వెలుతురు:**
ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పటి నుండి మరో లెక్క.. నాలో కూడ మార్పు వచ్చింది. నేనేంటో చూపిస్తా.. జగన్ 2.0 ను చూడబోతున్నారంటూ మాజీ సీఎం జగన్ సంచలన కామెంట్స్ చేశారు.ప్రజల కోసం పని చేస్తే ఎలా ఉంటుందో చూపించామని, ఇప్పుడు కార్యకర్తల కోసం పని చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తానని అన్నారు వైసీపీ అధినేత జగన్ అన్నారు. బెజవాడ వైసీపీ కార్పోరేటర్లతో సమావేశమైన జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎన్నికల సందర్భంగా చెప్పినట్టుగానే పథకాలు అమలు చేయలేక చంద్రబాబు చేతులు ఎత్తేస్తున్నారని ఎద్దేవా చేశారు.లండన్ నుంచి వచ్చిన తర్వాత తొలిసారిగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో నేతలను ఉద్దేశించి జగన్ మాట్లాడారు. ఈ సమావేశంలోనే ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తల కోసం ఇకపై గట్టిగా పని చేస్తాను అని చెబుతూనే తప్పుడు కేసులు పెట్టిన వారిపై ప్రైవేటు కేసులు పెడతానంటూ వార్నింగ్ ఇచ్చారు. తాము అధికారంలో ఉన్నప్పుడు పాలనపై ఫోకస్ పెట్టి కార్యకర్తలను విస్మరించిన వాట వాస్తవమేనని ఇకపై అలా జరగదని హామీ ఇచ్చారు. ఇప్పుడు చంద్రబాబు పెట్టిన కష్టాలు, బాధలు చూస్తున్నామని కచ్చితంగా అన్నింటికీ బదులు తీర్చుకుంటామని అన్నారు. అధికార పార్టీ నాయకులు దొంగ కేసులు పెడుతున్నారని, బెదిరిస్తున్నారని అయినా ఎవరూ భయపడొద్దని భరోసా ఇచ్చారు. ఈసారి కచ్చితంగా అధికారంలోకి వస్తామని జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 30 ఏళ్లు పరిపాలిస్తామన్నారు. విలువలు విశ్వసనీయతతో రాజకీయాలు చేస్తున్నామని వాటిని ప్రజలు గుర్తిస్తున్నారని 9 నెలలు అయిన చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇలా జరుగుతుందని ఎన్నికల ప్రచారంలోనే చెప్పానని గుర్తు చేసారు జగన్. ఇప్పుడు అన్నీ ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ఏరులై పారుతోందని ఊరికో బెల్టుషాపు నడుస్తోందని వాటినే ఎమ్మెల్యేలు నడిపిస్తున్నారని ఆరోపించారు జగన్. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఏ పని కావాలన్నా ఎమ్మెల్యేల నుంచి చంద్రబాబు వరకు ముడుపు చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు ఉంటాయని కేసులు పెడతారని వాటిని చూసి భయపడిపోవద్దని అన్నారు జగన్. అలాగని వ్యక్తిత్వాన్ని కోల్పోవద్దని సూచించారు. అందుకు తానే ఉదాహరణ అని అన్నారు జగన్. టీడీపీ కాంగ్రెస్ కలిసి తనపై అక్రమ కేసులు పెట్టి 16 నెలలు జైల్లో కూడా ఉంచారని తర్వాత ఏం జరిగిందో అందరికి తెలుసని అన్నారు. ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. లోకల్ సంస్థల ఎన్నికల్లో ఎవరూ సాధించలేని విజయాలను వైసీపీ సొంతు చేసుకుందని వారిలో కొందర్ని కూటమి ప్రభుత్వం ప్రలోభాలు పెట్టి లాక్కుంటుందని అన్నారు జగన్. కొందరు మాత్రం వైసీపీకి మద్దతుగా నిలబడ్డారని గుర్తు చేశారు. అలా నిలబడిన వారిని చూసి గర్వపడుతున్నాను అన్నారు. ఇదంతా ప్రజల సహకారంతోనే సాధించామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారమన్నారు. ఎప్పుడు ఏ పథకం ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామన్నారు. కరోనా లాంటి పరిస్థితుల్లో కూడా సాకులు చెప్పకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు జగన్. అందుకే వైసీపీ నేతలు, కార్యకర్తలు సగర్వంగా ప్రజల మధ్యకు వెళ్లగలుగుతున్నారని జగన్ అన్నారు. అన్ని కష్టాల్లో ప్రజలకు అండగా ఉండటంతో కాలర్ ఎగరేసుకొని తిరగుతున్నామని చెప్పుకొచ్చారు. గెలిచిన 9 నెలలే అవుతున్నా ప్రజల మధ్యకు వెళ్లలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు గురించి అడుగుతున్నారని తెలిపారు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసు రాజ్యం నడుపుతున్నారని ఆరోపించారు జగన్. చంద్రబాబు నైజం ప్రజలకు పూర్తిగా అర్థమవుతుందని అందుకే వచ్చే ఎన్నికల నాటికి ఊహించని మెజార్టీతో వైసీపీ అధికారంలోకి వస్తుందన్నారు. జమిలీ ఎన్నికలు అంటున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా విశ్వసనీయతతో ప్రజల ముందుకు వెళ్దామన్నారు. ఈసారి జగనన్న 2.0 చూస్తారని అన్నారు. కార్యకర్తల కోసం జగన్ పని చేస్తే ఎలాఉంటుందో చూస్తారని అన్నారు. కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు చూసిన తర్వాత అండగా ఉండాలని నిర్ణయించుకున్నానని అన్నారు. తప్పుడు కేసులు పెట్టే వాళ్లపై ప్రైవేటు కేసులు పెడతామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతినెలా సంక్షేమ పథకాలను అమలు చేశామని, సూపర్ సిక్స్ అంటూ ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. జనంలోకి కూటమి నేతలు వెళితే అసలు విషయం వారికి తెలుస్తుందని జగన్ అన్నారు. ఇలా విదేశీ పర్యటన ముగించుకున్న జగన్.. తొలిసారిగా విజయవాడ కార్పొరేటర్లతో, ముఖ్య నాయకులతో సమావేశమై చేసిన ప్రసంగం ఏపీలో పొలిటికల్ హాట్ టాపిక్ గా మారింది.

# కృష్ణానదిపై తొమ్మిది వంతెనలు

- త్వరలో ఆమోదం వచ్చే అవకాశం
- కేంద్రం వద్దకు రాష్ట్ర ప్రతిపాదనలు
- వీటిల్లో ఇప్పటికే ఒకటి నిర్మాణం



**అమరావతి ఫిబ్రవరి11(వెలుతురు):**
అమరావతి రాజధానికి అనుసంధానంగా కృష్ణానదిపై మొత్తం తొమ్మిది వంతెనలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అదే జరిగితే కృష్ణా, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాలో కొంతభాగం కలిపి అతి పెద్దనగరంగా తయారవనున్నాయి. వీటి నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అమరావతి కొత్త రైల్వేలైన్‌తో సమానంగా వీటిని కూడా పూర్తిచేయాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలిసింది. అమరావతి ఔటర్‌రింగు రోడ్డుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో వీలైనంత త్వరగా మిగిలిన పనులూ పూర్తి చేసుకునేందుకు వీలుగా ప్రణాళికలు రూపొందిస్తోంది. ప్రసుతం కృష్ణానదిపై కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్యలో ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గ వారధి ఉన్నాయి. కృష్ణా, బాపట్ల జిల్లాలను కలుపుతూ పెనుమూడి వారధి ఉంది. వీటికితోడు త్వరలో రాజధానిలో నుండి వెళ్లే పశ్చిమ జాతీయ రహదారి వంతెన అందుబాటులోకి రానుంది. ఇవి కాకుండా మరో ఆరు వంతెనలు ఏర్పాటు చేయనున్నారు. ఔటర్‌రింగురోడ్డుకు అనుసంధానంగా అమరావతి పశ్చిమ ప్రాంతంలో అమరావతి, మున్నలూరు మధ్య అతిపెద్ద వంతెన నిర్మించనున్నారు. వైకుంఠపురం కేతనకొండ మధ్యలో ఇన్నర్‌రింగురోడ్డుపై మరో వంతెన నిర్మిస్తారు. ఉద్దండ్రాయునిపాలెం, ఇబ్రహీంపట్నం మధ్య రాజధాని ఐకానిక్ బ్రిడ్జి కట్టనున్నారు. వీటితోపాటు వెంకటపాలెం, సూరాయపాలెం మధ్యలో పశ్చిమ జాతీయ రహదారి వంతెన పూర్తవుతోంది. మొత్తం నాలుగు వంతెనలు అమరావతి నూతన నగరంతో కలిసే విధంగా నిర్మించ నున్నారు. ఇవి కాకుండా రాజధాని తూర్పుభాగంలో పెనమలూరు మండలం చోడవరం గుంటూరు జిల్లా రామచంద్రాపురం దగ్గర్లో ఇన్నర్‌రింగురోడ్డు వంతెన కట్టనున్నారు. కృష్ణా జిల్లా కాసరనేనివారిపాలెం గుంటూరు జిల్లా పెదకొండూరు మధ్య తూర్పు జాతీయ రహదారి బ్రిడ్జి రానుంది. వల్లూరుపాలెం మున్నంగి మధ్యలో జాతీయ రహదారి వస్తుంది. వీటికి దిగువలో పెనుమూడి వారధి కూడా ఉంది. కృష్ణానదిపై కొత్తగా నిర్మించే వంతెనలన్నీ ఒక్కోదానికి 10 లేదా 15 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండనుంది. దీంతో ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం చెబుతోంది.

**కృష్ణానదిలో పర్యాటకానికి ప్రణాళిక:**
కొత్తగా నిర్మించబోయే వంతెనలతోపాటు ఒకటీ రెండు బ్యారేజీలు నిర్మించడం ద్వారా నీటిని నిల్వచేసి కృష్ణానదిలో వాటర్ ఎమ్యూజ్‌మెంట్ ఏర్పాటు చేయాలంటూ గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా విడుదల చేసిన విజన్ 2020-21 డాక్యుమెంటులో ప్రస్తావించారు. దీనిలో భాగంగానే ప్రకాశం బ్యారేజీ నుండి అటు కృష్ణాజిల్లా(ప్రస్తుత ఎన్టీఆర్), గుంటూరు జిల్లావైపు తాడేపల్లి దగ్గర ట్రైనింగ్ వాల్స్ నిర్మించి పర్యాటకం, నీటిలో బోటు షికార్లు ఏర్పాటు చేయాలనేది గతంలో ఉన్న ప్లాను. దీన్ని ప్రస్తుతం అమలు చేసేందుకు వీలుగా ప్రకాశం బ్యారేజీ నుండి దిగువకు రిటైనింగ్ వాల్స్ చేపడుతున్నారు. ఎన్టీఆర్ జిల్లావైపు గోడ నిర్మాణం పూర్తి చేయగా, గుంటూరు జిల్లావైపు నిర్మాణానికి ఇటీవల రూ.294 కోట్లు కేటాయించారు. దీనిలో భాగంగానే పెదపులిపాక సమీపంలో బ్యారేజీ నిర్మాణం చేపట్టాలనేది గత ప్లాను. ఇటీవల ఇచ్చిన మాస్టర్‌ప్లానులో దీన్ని కూడా చూపించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com